చిరంజీవి తొలి రంగస్థల నాటకానికి 50 ఏళ్లు..
నాటి విశేషాలు పంచుకుంటూ మెగాస్టార్ పోస్ట్
8 లో..

తెలుగు దినపత్రిక
# కబురు
KABURU TELUGU DAILY
RNI APTEL/1999/00110

ఇదండీ..కబురు..



సంపుటి : 22 సంచిక : 320 | ఆదివారం అక్టోబర్ 27 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

# హైదరాబాద్ అభివృద్ధి..
# తట్టుకోలేక విష ప్రచారం



**కబురు, హైదరాబాద్ అక్టోబర్ 26**

నగరంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేని కొందరు వ్యక్తులు కావాలనే విష ప్రచారం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండిపడ్డారు. మూసీ నిర్వాసితులకు అద్భుతమైన జీవితాన్ని ఇవ్వాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. మూసీ నిర్వాసితులకు వారు ఉండే చోటే అద్భుతమైన టవర్స్ నిర్మించి, వారి పిల్లలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తామని భట్టి తెలిపారు. మూసీ నిర్వాసిత మహిళలతోపాటు నగరంలోని డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామన్నారు.

అనంతరం నరెడ్కో నిర్వహిస్తున్న ప్రాపర్టీ షోను భట్టి విక్రమార్క సందర్శించారు. ఈ సందర్భంగా స్థిరాస్తి వ్యాపారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బ్యాంకర్లతో చర్చించి స్థిరాస్తి వ్యాపారులకు రుణాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని భట్టి హామీ ఇచ్చారు. హైడ్రాపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తూ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఉన్న పార్కులు, చెరువులు, గుట్టలు, ప్రభుత్వ భూములను రక్షించేందుకు మాత్రమే హైడ్రా ఉందని భట్టి తెలిపారు. అనుమతి ఉన్న నిర్మాణాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు.

# సన్నవడ్లకు రూ.500 బోనస్ వర్తింపు
# ధాన్యం సేకరణ కేంద్రాల ఏర్పాటు



- మెట్రో మార్గాల విస్తరణకు ఆమోదం
- ఉద్యోగులకు రెండు డిఎల చెల్లింపు
- ములుగులో గిరిజన వర్సిటీకి211 ఎకరాల భూమి
- గోషామహల్‌లో ఉస్మానియా నిర్మాణం
- పలు నిర్ణయాలకు కేబినేట్ ఆమోదం

**కబురు, హైదరాబాద్ అక్టోబర్ 26**

రాష్ట్రంలో రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సన్న వడ్లకు రూ.500 బోనస్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ధాన్యం సేకరణకేంద్రాల ఏర్పాటకు మంత్రిమండలి ఆమోదించింది. అలాగే మెట్రో రైలు విస్తరణ ప్రాజెక్టులకు కూడా కేబినేట్ ఆమోదం తెలిపింది. నాగోల్, ఎల్‌బి ఆనగర్, హయత్‌నగర్,శంషాబాద్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎన్నికల హామీలు సహా మేనిఫెస్టోపై చర్చించింది. ఇప్పటివరకూ వేసిన కేబినెట్ సబ్ కమిటీలు, వాటి నివేదికలపై చర్చించింది. ములుగు జిల్లాలో సమ్మక్క సారలమ్మ సెంట్రల్ వర్సిటీకి ఎకరానికి రూ.250 చొప్పున భూమిని కేటాయించాలని నిర్ణయించింది. అలాగే, మద్దూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయడానికి ఆమోదం తెలిపింది. హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధి పెంపుపైనా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రేరాలో 54 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీకి ఆదేశాలిచ్చింది. ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉస్మానియా ఆస్పత్రి పునఃనిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ భూమి బదలాయిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దీపావళి పండుగ వేళ ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగ్‌లో ఉన్న రెండు డీఏల విడుదలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఒక డీఏ వచ్చే నెల వేతనంతో.. మరో డీఏ మార్చిలో ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించింది. పండుగ వేళ పెండింగ్‌లో ఉన్న రెండు డీఏ విడుదలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మిగతాద్ది 2 లో

## నేటి నుంచి ఆర్టీసీ కార్గో
## హోం డెలివరీ సేవలు

తెలంగాణ ఆర్టీసి కార్గో సేవలను ఆదివారం(అక్టోబర్ 27) నుంచి విస్తరించనుంది. కార్గోలో బుక్ చేసిన వస్తువులను ఆదివారం నుంచి వినియోగదారుల ఇంటి వద్దకే అందించే సౌకర్యం కల్పించనున్నారు. తొలుత హైదరాబాద్‌లో పైలట్ ప్రాజెక్టుగా పార్సిళ్ల హోం డెలివరీ ప్రారంభించనున్నారు.

ఈ విషయాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాకు తెలిపారు. ఇప్పటికే ఆర్టీసీ కార్గో సేవలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ప్రత్యేక కేంద్రాల ద్వారా అందిస్తున్న విషయం తెలిసిందే.



పార్సిళ్ల హోం డెలివరీ ఛార్జీలు..
0 నుంచి 1 కేజీ పార్శిల్‌కు రూ.50
1.01నుంచి 5 కేజీలకు రూ.60
5.01 నుంచి 10 కేజీలకు రూ.65
10.1 నుంచి 20 కేజీలకు రూ.70



# కొడంగల్ నుంచే
# రేవంత్ పతనం

.కాంగ్రెస్ నేతలు పలువురు బిఆర్ఎస్‌లో చేరిక
.తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ నేత కెటిఆర్

**కబురు, హైదరాబాద్ అక్టోబర్ 26**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత ఇలాఖాలో కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం పర్యటనలో ఉండగానే.. సొంత పార్టీకి చెందిన పలువురు నేతలు సీఎంకు షాకిచ్చారు. పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లోనే కాంగ్రెస్ సర్కారుపై తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కొడంగల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ దయాకర్ రెడ్డితోపాటు.. బీఎస్పీ తరపున అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన నర్మద బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. దాదాపు వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు కూడా కారెక్కారు.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ మాజీ ఎంపీపీ, బీఎస్పీ కాంటెస్టెడ్ క్యాండిడేట్ నర్మదా, పలువురు కాంగ్రెస్ నాయకులు కారెక్కారు. వీరందరికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

02



## ఏఐసీసీ అగ్ర నేతలను కలిసిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**కబురు న్యూస్,న్యూ ఢిల్లీ,అక్టోబర్ 26 :**



దేశ రాజధాని న్యూఢిల్లీలో రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జాతీయ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అధ్యక్షులుగా నియామకమై రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అగ్రనేత లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కలిసి రాష్ట్ర రాజకీయాలపై ఆయనతో చర్చించారు.

## ఈడీ కార్యాలయానికి క్యూ కడుతున్న బాధితులు..

అమోయ్ కుమార్‌పై ఫిర్యాదులు

హైదరాబాద్: సీనియర్ ఐఏస్ అధికారి అమోయ్ కుమార్‌పై ఫిర్యాదు చేసేందుకు బాధితులు ఈడీ కార్యాలయానికి క్యూ కడుతున్నారు. వట్టినాగులపల్లిలోని శంకర్‌హిల్స్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం ఈడీ అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. ధరణి పోర్టల్‌ను అడ్డం పెట్టుకొని అక్రమాలకు పాల్పడ్డారని, 200 ఎకరాలు అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

02



# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్
## – మంత్రి పొంగులేటి



**కబురు, హైదరాబాద్ అక్టోబర్ 26**

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్‌ను పొందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని.. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. లబ్ధిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్‌ను శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పరిశీలించారు. ఈ యాప్‌లో ఒకటి రెండు మార్పు చేర్పులను మంత్రి సూచించారు. ఆయన సూచనల మేరకు మార్పులు చేసి వచ్చే వారంలో యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "కొద్దిరోజుల్లోనే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తాం. ఇందుకు చేయాల్సిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. గ్రామీణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని యాప్‌లో తెలుగు వెర్షన్ ఉండేలా చూడాలని సూచించా. లబ్ధిదారుల ఎంపిక నుంచి ఇళ్ల కేటాయింపు వరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంతవరకు వినియోగించుకోవాలి. పేదవారికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం" అని మంత్రి తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలని ఆదేశించారు.

తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

# కొడంగల్ నుంచే రేవంత్ పతనం

మొదటిపేజీ తరువాయి

రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించే దిశగా పని చేస్తామని నేతలు పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో అన్ని వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి మోసం చేశారని వారు ధ్వజమెత్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మా సిటీని రేవంత్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకిం చారని, అధికారంలోకి వచ్చిన తరువాత కొడంగల్‌లోనే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తక్కువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికను పక్కన పెట్టారని.. కేవలం కమీషన్ల కోసం కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును చేపట్టారని ఆరోపించారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు పలు వర్గాల ఆందోళనలు, ధర్నాలతో తెలంగాణ అట్టుడుకుతోందని, మంత్రులు మాత్రం విహార యాత్రల్లో ఎంజాయ్ చేస్తున్నారని మండిపడ్డారు. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని వ్యాఖ్యానించారు. పదేళ్లు ప్రగతిపథంలో పరుగులు పెట్టిన తెలంగాణ రాష్ట్ర ఆదాయం తగ్గుతోందని, కాంగ్రెస్ నేతల ఆదాయం మాత్రం పెరుగుతోందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ హెలికాప్టర్ ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో తరిస్తోందని, ఇది అధికార దుర్వినియోగం కాకపోతే మరేంటని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా కలిసికట్టుగా పనిచేసి కొడంగల్‌లో కాంగ్రెస్‌ను ఓడించాలని నేతలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మా సిటీని తీవ్రంగా వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కొడంగల్‌లోనే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేయడంతో స్థానిక ప్రజలు తరిమికొట్టే పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. పాలమూరు ? రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తక్కువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికలు పక్కనపెట్టి, కేవలం కమిషన్ల కోసం కొడంగల్ లిఫ్ట్ ప్రాజెక్టును చేపట్టారని మండిపడ్డారు.మొన్నటిదాకా రేవంత్ రెడ్డి తిట్టిపోసిన మెగా ఇంజనీరింగ్ కంపెనీకి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కంపెనీకి కాంట్రాక్టు కట్టబెట్టడం వెనక ఉన్న మతలబు ఏంటో అర్థం చేసుకోవాలన్నారు. ధర్నాలు, రాస్తారోకోలతో తెలంగాణ అట్టడుకుతుంటే? మంత్రులు విహార యాత్రల్లో ఎంజాయ్ చేస్తున్నారని దుయ్యబట్టారు. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ హెలికాప్టర్ ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో తరిస్తోందని, ఇది అధికార దుర్వినియోగం కాకపోతే మరేంటని ప్రశ్నించారు.

## సంపాదకీయం

# మరీ ఇంత బరితెగింపా?

ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉండేవారు వివాదాస్పదులవుతారో, లేక అలాంటివారినే ఆ పదవికిఎంపిక చేస్తారో గానీ మరోసారి అక్కడి లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్‌కుమార్ సక్సేనా వార్తల్లోకెక్కారు. ఈసారి ముఖ్యమంత్రితో వచ్చిన జగడం వల్లకాక సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్ వల్ల ఆయన పేరు మార్మోగింది. ఢిల్లీ మహానగరంలో రోడ్ల వెడల్పు కోసం 1,100 వృక్షాలు నేల కూల్చడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌కు జవాబిస్తూ సక్సేనా వింత వాదన చేశారు. కేంద్ర సాయుధ పోలీసు దళాల కోసం కేంద్రం నిర్మిస్తున్న ఆసుపత్రి భవనాల సముదాయానికి వున్న అప్రోచ్ రోడ్డును వెడల్పు చేయటం కోసం రిట్జ్ ప్రాంతంలో చెట్లను కూల్చారు. రూ. 2,200 కోట్ల భారీ వ్యయంతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు ప్రగతి ఎలావుందో పరిశీలించటానికి గత ఫిబ్రవరిలో వెళ్లిన ప్పుడు అక్కడున్న అధికారులెవరూ చెట్ల కూల్చివేతలకు అనుమతి అవసరమని తనతో చెప్ప లేదన్నది ఆయన వాదన. 1994లో తీసుకొచ్చిన ఢిల్లీ వృక్ష సంరక్షణ చట్టం (డీపీటీఏ) కింద అటవీ విభాగం కేంద్ర పర్యావరణ, అడవుల మంత్రిత్వ శాఖ నుంచి అనుమతి తీసుకుందనీ, ఢిల్లీ సీఎం, తానూ కూడా అందుకు అంగీకరించామనీ సక్సేనా వివరించారు. ఈ విషయంలో సర్వోన్నత న్యాయస్థానం నుంచి అనుమతి తీసుకోనట్టయితే కోర్టు ధిక్కారమవుతుందని తనకు తెలియదని ఆయన చెబుతున్నారు. లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్నవారికి అన్నీ తెలియాలని లేదు. నిజమే. కానీ తెలుసుకోవటం, తెలియజెప్పటం రివాజుగా సాగిపోవాలి.ఢిల్లీ సీఎం ఏదైనా నిర్ణయం తీసుకోగానే ఫలానా నిబంధన ప్రకారం ఇది చెల్లదని బుట్టదాఖలు చేయటం అలవాటైనవారికీ, అన్ని చట్టాలూ శోధించి ఆధిక్యతను చాటుకునేవారికీ నిబంధనలు తెలియలేదంటే ఎవరైనా నవ్విపోరా? చెట్లు కూల్చడం ఫిబ్రవరి 16న మొదలైతే, జూన్ 10న ఢిల్లీ అభివృద్ధి సంస్థ (డీడీఏ) వైస్ చైర్మన్ చెప్పేవరకూ తెలియదనటం ఆశ్చర్యకరం. గురువారం సుప్రీంకోర్టు ఈ విషయాన్ని సూటిగా ప్రశ్నించింది. ఏప్రిల్ 10నే లెఫ్టినెంట్ గవర్నర్‌కు చెప్పినట్టు రికార్డులు చూస్తే వెల్లడవుతోందని ధర్మాసనం తెలిపింది.పోనీ తెలియదనే అనుకుందాం... చట్ట నిబంధన తెలియక పొరపాటు చేశానని పౌరుడె వరైనా అంటే చెల్లుతుందా? అధికారులు నిబంధనలను సరిగా అర్థం చేసుకోకపోవటంవల్ల పొర పాటు జరిగిందని, ఇది ప్రజా ప్రయోజనం కోసం చిత్తశుద్ధితో చేసిన పని అని లెఫ్టినెంట్ గవర్నర్ అఫిడవిట్ చెప్పటమూ సరికాదు. సక్సేనా కార్పొరేట్ రంగంలో, వివిధ సామాజిక రంగాల్లో విశేషానుభవం కలవారని అంటారు. ఒక కార్పొరేట్ రంగానికి చెందిన వ్యక్తిని లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమించటం ఇదే ప్రథమం. అలాంటి వ్యక్తి సైతం నిబంధన ఉల్లంఘిస్తే ఎలా?

అసలు ఆ రోడ్ల వెడల్పు ప్రాజెక్టు వెనక మరింత వివాదం ఉన్నదని మీడియా కథనాలు చెబుతున్నాయి. ఆగస్టు 2022లో డీడీఏ ఆమోదించిన ప్లాన్‌కూ, అనంతర కాలంలో సవరించిన ప్లాన్‌కూ మధ్య ఎన్నో వ్యత్యాసాలున్నాయని ఆ కథనాలు వివరిస్తున్నాయి. ఆ ప్రాంతంలో ఉండే ఫార్మ్ హౌస్‌లకూ, శ్రీ జ్ఞానానంద ఆశ్రమం, ఇతర ప్రైవేటు ఆస్తులకూ నష్టం కలుగుతున్నదన్న కారణంతోనే ముందనుకున్న ప్లాన్ కాస్తా సవరించారన్నది అభియోగం. పర్యవసానంగా అక్కడి అటవీ భూముల్లోని చెట్లు కూల్చేయాల్సి వచ్చిందని ఆ కథనాలు చెబుతున్నాయి. ముందు రూపొందిన మ్యాప్ ప్రకారం రోడ్లు వెడల్పు చేస్తే 50 చెట్లకు మించి నష్టం ఉండేది కాదని లెక్కేస్తున్నారు.పైగా మార్చిన ప్లాన్ వల్ల సాధారణ పౌరుల నివాస గృహాలకు నష్టం జరిగిందని మీడియా కథనాలు వివరిస్తున్నాయి. అంటే నోరూ వాయీ లేని వారికి ఎంత నష్టం కలిగినా ఫర్వాలేదు... సంపన్నులకు మాత్రం తేడా రావొద్దన్నది అధికారుల ఉద్దేశం. ఈ విషయంలో గోశాల రోడ్‌కు చెందిన పౌరుడు నీరజ్ కుమార్... ప్రధాని మొదలుకొని లెఫ్టినెంట్ గవర్నర్ వరకూ ఫిర్యాదులు చేసినా ఫలితం లేకపోయింది. దాంతో సుప్రీంకోర్టు ముందు దాఖలైన కోర్టు ధిక్కార పిటిషన్‌లో తాను కూడా కక్షిదారుగా ఉండదల్చుకున్నట్టు దరఖాస్తు చేసుకున్నాడు. లెఫ్టినెంట్ గవర్నర్ ఆ ప్రాంతాన్ని సందర్శించటానికి సంబంధించిన రికార్డు ఉందో లేదో తెలియదని, అందుకు వ్యవధి కావాలని కూడా డీడీఏ సుప్రీంకోర్టుకు తెలిపింది. కానీ ఇంత చిన్న సమాచారం కోసం ఎన్నాళ్లు వెదుకుతారని ధర్మాసనం గట్టిగా ప్రశ్నించటంతో, అక్షింతలేయటంతో లెఫ్టినెంట్ జనరల్ జవాబివ్వటం తప్పని సరైంది. కింది స్థాయిలో జరిగిన లాలూచీలు సక్సేనాకు తెలియలేదనుకున్నా ఫిర్యాదు వచ్చినప్పుడైనా ఆరా తీయలేదంటే ఏమనుకోవాలి? దేశంలో అభివృద్ధి పేరుతో జరిగేదంతా ఇలాగే ఉంటున్నది.సంపన్నుల కోసం ఏం చేయడానికైనా సిద్ధపడే అధికారులు పేదలకు నిలువ నీడ లేకుండా పోతున్న దన్న స్పృహ లేకుండా వ్యవహరిస్తుంటారు. ప్రశ్నించినవారిపై కేసులు బనాయించటం, జైళ్లలో పెట్టడం సర్వసాధారణమైంది. ఇప్పుడు డీడీఏ నిర్వాకం కారణంగా భారీయెత్తున చెట్లు కూలి పోవటం మాత్రమే కాదు... 43 ఏళ్లుగా ఆ ప్రాంతంలో చిన్నా చితకా ఇళ్లలో నివసిస్తున్నవారిని నిర్దాక్షి ణ్యంగా ఖాళీ చేయించారు.దేశంలోని కీలక వ్యవస్థలన్నీ కొలువుదీరిన చోటే ఇంతగా నియమోల్లంఘనలు చోటుచేసుకుంటే ఏ ఛత్తీస్‌గఢ్ అడవుల్లోనో, ఇతర మారుమూల ప్రాంతాల్లోనో సక్రమంగా జరుగుతున్నాయని ఎలా అనుకోగలం? ఇలాంటి దురన్యాయాలుంటే తిరుగుబాట్లు రావా? సమస్య మూలాలు వదిలి పరిష్కారాలు వెదికే తెలివితక్కువతనం మరిన్ని సమస్యలకు దారితీయటం లేదా? ప్రభుత్వాలు ఆలోచించాలి. తామే చట్టాలు ఉల్లంఘిస్తే, మానవీయతను మరిస్తే సామాన్య పౌరు లను చట్టబద్ధంగా నడుచుకొమ్మని చెప్పే నైతికార్హత ఉంటుందా?

# సన్నవడ్లకు రూ.500 బోనస్ వర్తింపు

# ధాన్యం సేకరణ కేంద్ర్రాల ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి

డీఏల విడుదలతో పాటు ఈ భేటీలో కేబినెట్ మరికొన్ని కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ములుగులో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీకి ఎకరా రూ.250 చొప్పున 211 ఎకరాల భూమి కేటాయింపు, ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ భూమి బదలాయింపుకు మంత్రి మండలి ఒకే చెప్పింది. దీంతో పాటుగా.. ఏటూరు నాగారాన్ని రెవెన్యూ డివిజన్ చేస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. దీంతో ఏటూర్ నాగారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు బాణా సంచాలు కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. ఇదిలా వుంటే అటు, హైదరాబాద్ నగరంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక కొందరు కావాలనే విష ప్రచారం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి మండిపడ్డారు. నరెడ్కో నిర్వహిస్తోన్న ప్రాపర్టీ షోను శనివారం ఆయన సందర్శించారు. మూసీ నిర్వాసితులకు అద్భుతమైన జీవితాన్ని ఇవ్వాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. నిర్వాసితులకు వారు ఉండే చోట అద్భుతమైన టవర్స్ నిర్మించి.. వారి పిల్లలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తామని తెలిపారు. మూసీ నిర్వాసిత మహిళలతో పాటు నగరంలోని డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామన్నారు. మరోవైపు, స్థిరాస్తి వ్యాపారుల సమస్యల

పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బ్యాంకర్లతో చర్చించి వారికి రుణాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. హైడ్రాపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణలో ఎక్కడా మంచినీటి సమస్య రావద్దు స్వచ్ఛమైన మంచి నీటినే సరఫరా చేయండి మిషన్ భగీరథ నిర్వహణలో లోపాలు రాకూడదు అధికారులతో సమీక్షలో మంత్రి సీతక్క ఆదేశాలు హైదరాబాద్,అక్టోబర్26(ఆర్ఎన్ఎ): తెలంగాణలో ఎక్కడా తాగునీటి సరఫరాలో సమస్య రానీయ కూడదని మంత్రి సీతక్క ఆదేశించారు. శుద్ధి చేసిన నీరే సరఫరా అయ్యేలా చూడాలని సూచించారు. కోట్లాదిమంది ప్రాణాలు మిషన్ భగీరథ సిబ్బంది చేతిలో ఉన్నాయని.. అందుకే అధికారులు అంతా బాధ్యతతో పనిచేయాలని మంత్రి సీతక్క అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గత వేసవికాలంలో నీటి ఎద్దడి ఉన్నా ఎలాంటి సమస్య లేకుండా తాగునీటిని అందించామని స్పష్టం చేశారు. 13456 మంచినీటి సహాయకులకు శిక్షణ ఇచ్చామని గుర్తుచేశారు. ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్‌ను త్వరలో అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఎర్ర మంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో జిల్లాల వారీగా అధికారులతో మంత్రి సీతక్క శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాల వారీగా గ్రామీణ మంచి నీటి సరఫరా వ్యవస్థ పనితీరుపై సమీక్షించారు. ఈ సమావేశానికి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు. సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... రిజర్వాయర్లలో సరిపోయినంత నీటి నిల్వలు ఉన్నాయని.. వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. లోకల్ సోర్స్‌ల మీద దృష్టి పెట్టాలని అన్నారు. ప్రతి ఐదు, ఆరు నియోజకవర్గాలను ఒక యూనిట్‌గా ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. చాలా గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు వస్తున్నా ప్రజలు బోర్లు వేయించాలని, ఆర్వో ఎ÷-లాంట్లు ఏర్పాటు చేయాలని కోరారు. మిషన్ భగీరథపై వేల కోట్లు ఖర్చుపెట్టిన తర్వాత బోర్ల మీద, ఆర్వో ప్లాంట్ల మీద ప్రజలు డిపెండ్ అవుతున్నారని అన్నారు. ఆ విధానం పోయేలా మిషన్ భగీరథ సిబ్బంది పని చేయాలి. మిషన్ భగీరథ నీళ్లపై ప్రజలకు నమ్మకం కలిగించాలి. ప్రతి గృహానికి నల్లా నీరు అందేలా చర్యలు చేపట్టాలి. మిషన్ భగీరథ ట్యాంకులను తరచూ శుభ్ర పరచాలి. మిషన్ భగీరథ పైప్ లైన్ల లీకేజీని అరికట్టాలి. తాగునీటి సరఫరాపై అన్ని గ్రామాల నుంచి నెలవారీగా నివేదికలు తెప్పించండి.నీటి సరఫరాలో సమస్య తలెత్తుతున్న ఉట్నూర్ వంటి ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని డిప్యూట్ చేయండి. క్షేత్రస్థాయిలో ఏ చిన్న సమస్య తలెత్తినా పై అధికారులకు సమాచారం ఇవ్వాలి. ఏ నెలలో ఏ పని చేయాలో క్యాలెండర్‌ను రూపొందించు కోవాలి. ప్రతి ఏఈ చేతిలో యాక్షన్ ఉండాలి. ఆయా గ్రామాల్లో ఏదన్నా సమస్యతో మిషన్ భగీరథ నీరు రాకపోతే ప్రత్యామ్నాయం చేసుకోవాలి. మోటు పాట్లు సవరించుకొని పనితనాన్ని మెరుగుపరుచు కోవాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# కేసీ వేణుగోపాల్ ను కలిసిన

# పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

కబురు న్యూస్,న్యూ ఢిల్లీ,అక్టోబర్ 25 :

రాష్ట్ర టీపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఢిల్లీ పర్యటనలో భాగంగా శనివారం రోజున కుటుంబ సమేతంగా ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వేణుగోపాల్ కు రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ,రాష్ట్రంలో పార్టీని క్షేత్రా స్థాయిలో బలోపేతం చేసే ప్రణాళికను ఆయనకు వివరించారు.టీపీసీసీ అధ్యక్షుడిగా తాను బాధ్యతలు చేపట్టిన నుండి నేటి వరకు చేపట్టిన పార్టీ కార్యక్రమాలను ఆయనకు వివరించారు.రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ హామీలు,రుణమాఫీ,నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనతో పాటు స్కిల్ యూనివర్సిటీ,విదేశీ పెట్టుబడులపై ఆయనతో చర్చించారు.పార్టీని



క్షేత్రస్థాయిలో బలోపేతం చేసిన నాయకులను గుర్తించి నామినేటెడ్ పోస్టులను అందిస్తూ,నాయకుల మధ్య సమన్వయం చేస్తూ పార్టీని ముందుకు తీసుకువెళు తున్నామన్నారు.ప్రతి పక్షాలు అడ్డగోలుగా చేస్తున్న ఆరోపణలు తిప్పి కొడుతూ,ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్తున్న తీరును వివరించారు.టీపీసీసీ కార్యవర్గ ఏర్పాటును త్వరలో చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

# ఈడీ కార్యాలయానికి క్యూ కడుతున్న బాధితులు..

మొదటిపేజీ తరువాయి

తమ ప్లాట్లను ఎకరాల్లోకి మార్చి అడ్డగోలు రిజిస్ట్రేషన్లు చేశారని, రాత్రికి రాత్రే పత్రాలు సృష్టించారని వాపోయారు. 40 ఏళ్లుగా పొజిషన్‌లో ఉన్నా.. పోలీసు బలగాలతో వెళ్లగొట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు.“సర్వే నెంబరు 111 నుంచి 179 వరకు 460 ఎకరాల భూమి ఉంది. శంకర్‌హిల్స్‌లో సుమారు 3,300 మంది ప్లాట్ ఓనర్స్ ఉన్నారు. నిందితులు దాదాపు రూ.30వేల కోట్ల భూ కుంభకోణానికి పాల్పడ్డారు. మాకు జరిగిన అన్యాయంపై ఈడీకి ఫిర్యాదు చేశాం. ఐఏఎస్ అమోయ్ కుమార్‌తో పాటు ఇతర అధికారులు, పెద్దల పాత్రపై దర్యాప్తు జరపాలి” అని బాధితులు ఈడీ అధికారులను కోరారు.

# హైడ్రా ఐరన్ అమ్ముకోలే: బిల్డర్ ఆరోపణలపై కమిషనర్ రంగనాథ్ క్లారిటీ

ఎర్రకుంట చెరువులో కూల్చేసిన నిర్మాణాల ఐరన్?ను హైడ్రా అమ్ముకుందని ఓ బిల్డర్ చేసిన ఆరోపణలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. ఎర్రకుంట చెరువులో అక్రమంగా నిర్మించిన భవనాల వ్యర్థాలను తొలగించాలని సదరు బిల్డర్ సుధాకర్ రెడ్డికి గతంలో నోటీసులు జారీ చేశాం. కానీ బిల్డర్ అక్కడ ఉన్న ఐరన్ తీసుకొని భవన నిర్మాణ వ్యర్థాలను వదిలేసి వెళ్ళాడని తెలిపారు. భవన కూల్చివేత వ్యర్థాలను ఎత్తడానికి ఎంత అయినా బిల్డరే చెల్లించాలి. పిల్లర్ల మధ్యన ఉన్న ఇనుప చువ్వలను తొలగించి వాటిని అమ్మగా వచ్చిన డబ్బు పోను.. వ్యర్థాలు తీయడానికి అయిన ఖర్చు బిల్డర్ నుంచి వసూలు చేస్తామని స్పష్టం చేశారు.

# టపాకాయల దుకాణాదారులు అనుమతి తీసుకోవాలి



– ఇంచార్జ్ సి.పి. సింధూశర్మ వెల్లడి..

**కబురు,నిజామాబాద్,అక్టోబర్ 26 :** దీపావళి పండుగ సందర్భంగా టపాకాయల దుకాణాదారులు తప్పకుండా సంబంధిత డివిజనల్ స్థాయి పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని ఇంచార్జ్ సి.పి.సింధూశర్మ వెల్లడించారు.దీపావళి పండుగ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పేవారు వారి వారి సంబంధిత పోలీస్ డివిజనల్ అధికారి కార్యాలయం నుండి ధరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలన్నారు.దానికి సంబంధించిన ఇతర సమాచారం కోసం సంబంధిత డివిజనల్ స్థాయి అధికారిని సంప్రదించాలన్నారు.ఎవ్వరయిన సంబంధిత పోలీస్ డివిజనల్ స్థాయి అధికారి నుండి అనుమతిలేకుండా టపాకాయల దుకాణాలను నెలకొల్పినట్లయితే వారిపై ఎక్స్ ప్లోజివ్ యాక్టు 1884, రూల్స్ 1933 సవరణ 2008 ప్రకారంగా కఠిన చర్యలు తీసుకొనబడునన్నారు.టపాకాయల దుకాణాదారులు తప్పక ఈ క్రింది నిబంధనలు పాటించాలన్నారు.టపాకాయల దుకాణాలు సంబందిత ఖాళీ ప్రదేశాలలో నెలకొల్పాలని,ఖాళీ ప్రదేశానికి సంబంధించిన ఎన్.ఓ.సి సర్టిఫికేటు పొందపర్చాలని,ఒక క్లస్టర్ లో 50 షాపులకు మించరాదని,జనరద్దీగల ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపుల ఏర్పాటు చేయరాదు.అదేవిధంగా కళ్యాణ మండపాలలో సమావేశాల కేంద్రాలలో టపాకాయల దుకాణాలు నెలకొల్పరాదన్నారు.తాత్కాలిక టపాకాయల దుకాణాలలో ఫైర్ కు సంబంధించిన జాగ్రత్తలు తప్పక పాటించేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.దరఖాస్తు ఫారం పోలీస్ వెబ్ సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు డాట్ నిజామాబాద్ పోలీసు డాట్ ఇన్ లో ఆన్ లైన్ లో పొందపర్చడం జరిగిందన్నారు.అట్టి దరఖాస్తు ఫారం డౌన్ లోడ్ చేసుకొని,పూర్తి వివరాలతో సంబంధిత ఏసీపీ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవలెనన్నారు.

# సద్గురు శ్రీ త్యాగారాజ స్వామి శతగళ ఆరాధన ఉత్సవాన్ని జయప్రదం చేయాలి...



**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్26..** సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి శతగళ ఆరాధన ఉత్సవాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు ప్రతాప వంశస్థులు శ్రీనివాస్ కోరారు. శనివారం శక్కర్ నగర్ లో గల శ్రీరామ మందిరంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన వివరాలు వెల్లడించారు. నేడు బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ లో గల శ్రీరామ మందిరంలో మా తల్లిదండ్రులైన ప్రతాప అన్నపూర్ణ, స్వర్గీయ రామకృష్ణయ్య జ్ఞాపకార్థంగా సద్గురు శ్రీ త్యాగరాజ శతగళ ఆరాధన ఉత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 200మందికి పైగా సంగీత కళాకారులచే కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ లతో పాటు మెమెంటో లు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సంగీత ఆచార్యులు డాక్టర్ మండా సర్వేశ్వర్ రావు, డాక్టర్ టి.స్వప్న రాణి, రాకేష్ వైద్య లు హాజరవుతున్నారని అన్నారు. అతిథులుగా న్యాయమూర్తి శేష తల్పసాయి, కందకుర్తి యాదవ రావు, డాక్టర్ కాసర్ల నరేష్ రావులు, డా. మండా సర్వేశ్వర్ రావు, డా. టి. స్వప్న రాణి, రాకేష్ వైద్య, చంద్రాచార్య భాస్కర్ రాజు లు విచ్చేస్తున్నారన్నారు. సంగీత, సాహిత్య కళాకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ప్రతాప వంశస్థులు కోరారు. ఈ సమావేశంలో ప్రతాప గౌరి శంకర శాస్త్రి, ఉదయశ్రీ, దీప్తిశ్రీ, రాధ, కావ్యశ్రీ, గీతాలక్ష్మి, హేమలత, రామ మందిరం కమిటీ కార్యదర్శి వెంకట శర్మ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా

– కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు..





**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,అక్టోబర్ 26 :** నిజామాబాద్ జిల్లాలోని అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల చెక్ పోస్టుల వద్ద గట్టి నిఘా కొనసాగిస్తున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. సరిహద్దు ప్రాంతాల చెక్ పోస్టుల స్థితిగతులపై రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత జిల్లాల కలెక్టర్లు, రవాణా శాఖ అధికారులతో సమీక్ష జరిపారు. సరిహద్దు చెక్ పోస్టుల వద్ద కట్టుదిట్టమైన నిఘా కొనసాగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ఉమ్మడి తనిఖీ కేంద్రాల వద్ద ఇంకనూ ఏవైనా సదుపాయాలు అవసరం ఉన్నట్లయితే ప్రతిపాదనలు పంపాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ,పొరుగున గల మహారాష్ట్రకు ఆనుకుని ఉన్న జిల్లాలోని సాలూరా,కందకుర్తి,పోతంగల్,ఖండ్ గాం ప్రాంతాలలో ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు కొనసాగుతున్నాయని తెలిపారు.రవాణా,అటవీ,ఎక్సైజ్, పోలీస్,రెవెన్యూ,వాణిజ్య పన్నుల శాఖలు ఉమ్మడి చెక్ పోస్టుల వద్ద సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయని అన్నారు. ప్రతి చెక్ పోస్టు వద్ద రెండు చొప్పున సీ.సీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసి అక్రమ రవాణాకు ఆస్కారం లేకుండా అనునిత్యం పకడ్బందీ పర్యవేక్షణ జరిపిస్తున్నామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బీ.సీ కమిషన్ పర్యటన నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు





– సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్..

**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,అక్టోబర్ 26 :** రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాపై ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం ఈ నెల 29న నిజామాబాద్ కు విచ్చేయనున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. బీ.సీ కమిషన్ పర్యటనను పురస్కరించుకుని శనివారం ఐ.డీ.ఓ.సీలో సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ఆయా శాఖల అధికారులకు వారు నిర్వర్తించాల్సిన విధుల గురించి వివరిస్తూ, బాధ్యతలను పురమాయించారు.నిజామాబాద్కామారెడ్డి ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఈ నెల 29 న నిజామాబాద్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలోని బీసీ కమిషన్ స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల దామాషాపై అభిప్రాయాలు సేకరిస్తుందని అన్నారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిజామాబాద్ జిల్లాకు సంబంధించిన వారు,భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు కామారెడ్డి జిల్లాకు చెందిన వారు రాతపూర్వకంగా తమ అభిప్రాయాలను కమిషన్ కు నివేదించవచ్చని తెలిపారు.అభిప్రాయాల సేకరణ కోసం విచ్చేస్తున్న బీ.సీ కమిషన్ పర్యటన గురించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.కమిషన్ పర్యటనను పురస్కరించుకుని ఆయా శాఖల వారీగా అధికారులు,సిబ్బందికి కేటాయించిన విధులను తు.చ తప్పకుండా పాటించాలని, అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.అత్యంత కీలకమైన అంశంపై కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ జరుపనున్న దృష్ట్యా,ఈ ప్రక్రియకు ఎక్కడ కూడా ఏ చిన్న అవాంతరం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. తమ అభిప్రాయాలను కమిషన్ కు నివేదించేందుకు హాజరయ్యే వారికి సహకరించేందుకు వీలుగా రెండు హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఈ హెల్ప్ డెస్క్ ల వద్ద సరిపడా సిబ్బందిని, అవసరమైన స్టేషనరీని అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు,అభ్యర్థనలను నేరుగా సమర్పించవచ్చని సూచించారు.వారి అభ్యర్థనలతో పాటు నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను అందజేయాల్సి ఉన్నందున రిజిస్ట్రేషన్, హెల్ప్ డెస్క్ విభాగాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు.ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం వినతి పత్రాలతో కూడిన పూర్తి వివరాలు, వీడియోలు,ఫోటోగ్రాఫ్స్ తదితర వాటిని కమిషన్ కు సమర్పించాల్సి ఉన్నందున అన్నింటినీ జాగ్రత్తగా సిద్ధం చేసుకోవాలని సూచించారు.కాగా,ఎలాంటి ఒడిదుడుకులకు తావులేకుండా అవసరమైన బందోబస్తును ఏర్పాటు చేస్తామని అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు తెలిపారు. సన్నాహక సమావేశంలో డీఆర్డీఓ సాయాగౌడ్,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి స్రవంతి,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్,ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెయూ వీసీని కలిసిన పంచ రెడ్డి చరణ్



**కబురు న్యూస్,నిజామాబాద్ రూరల్,అక్టోబర్ 26 :** తెలంగాణ విశ్వవిద్యాలయ నూతన వైస్ చాన్స్ లర్ యాదగిరి రావుని తెలంగాణ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు పంచ రెడ్డి చరణ్ మర్యాదపూర్వకంగా కలిసారు.శనివారం ఆయన చాంబర్ లో శాలువాతో సత్కరించారుఈ సందర్భంగా పంచ రెడ్డి చరణ్ గత కొన్ని సంవత్సరాలుగా విశ్వవిద్యాలయంలో నెలకొన్న సమస్యలను వీసి దృష్టికి తీసుకెళ్లారు. నూతనంగా బాలికల వసతిగృహం నిర్మించాలని అలాగే విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని స్పోర్ట్స్ బోర్డ్ ను ఏర్పాటు చేయాలని అలాగే నూతన కోర్సులను ప్రవేశ పెట్టడంతో పాటు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను కూడా ప్రారంభించాలన్నారు.అలాగే విశ్వవిద్యాలయంలో వివిధ శాఖలలో బోధన,బోధనేతర సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తుందని దానిపై దృష్టి సారించాలని,పరిశోధన విద్యార్థులకు ప్రత్యేక వసతి గృహం నిర్మించాలని,న్యాక్ గుర్తింపు కోసం విశ్వవిద్యాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని దానికి తెలంగాణ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం తరపున కావలసిన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన విసి తో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ యాదగిరి,తెలంగాణ విద్యార్థి వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామావత్ లాల్ సింగ్,నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ సంస్థ చైర్మన్ కు సన్మానం



**కబురు న్యూస్, నిజామాబాద్ టౌన్,అక్టోబర్ 26 :** తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంత రెడ్డి రాజిరెడ్డి కి ఘనంగా సన్మానించారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఆయనని అభినందించారు. యువతకు,విద్యార్థినీవిద్యార్థులకు వారి బంగారు భవిష్యత్తుకు గ్రంథాలయ సంస్థ ఎంతో ఉపయోగపడుతుందని అంతటి గొప్ప సువర్ణ అవకాశం దక్కినందుకు ఆయనని అభినందించారు. చైర్మన్ ని కలిసిన వారిలో అధ్యక్షులు కే రామ్మోహన్ రావు,ఉపాధ్యక్షులు ప్రసాద్ రావు, లావు వీరయ్య,కోశాధికారి ఈవీఎల్ నారాయణ,నిజాంబాద్ డివిజన్ అధ్యక్షులు శిర్ప హనుమాన్లు,జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, రాధాకృష్ణ, సుధాకర్ రావు తదితరులు ఉన్నారు.

# జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్



**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 26** దేశ రాజధాని ఢిల్లీలో శనివారం కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఆయన నివాసంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

# కేసీ వేణుగోపాల్ ను కలిసిన పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**కబురు న్యూస్,న్యూ ఢిల్లీ,అక్టోబర్ 25 :** రాష్ట్ర టీపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఢిల్లీ పర్యటనలో భాగంగా శనివారం రోజున కుటుంబ సమేతంగా ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వేణుగోపాల్ కు రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ,రాష్ట్రంలో పార్టీని క్షేత్రా స్థాయిలో బలోపేతం చేసే ప్రణాళికను ఆయనకు వివరించారు.టీపీసీసీ అధ్యక్షుడిగా తాను బాధ్యతలు చేపట్టిన నుండి నేటి వరకు చేపట్టిన పార్టీ కార్యక్రమాలను ఆయనకు వివరించారు.రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ హామీలు,రుణమాఫీ,నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనతో పాటు స్కిల్ యూనివర్సిటీ,విదేశీ పెట్టుబడులపై ఆయనతో చర్చించారు.పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసిన నాయకులను గుర్తించి నామినేటెడ్ పోస్టులను అందిస్తూ,నాయకుల మధ్య సమన్వయం చేస్తూ పార్టీని ముందుకు తీసుకువెళుతున్నామన్నారు.ప్రతి పక్షాలు అడ్డగోలుగా చేస్తున్న ఆరోపణలు తిప్పి కొడుతూ,ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్తున్న తీరును వివరించారు.టీపీసీసీ కార్యవర్గ ఏర్పాటును త్వరలో చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

# ఉచిత దంత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 26

బాన్సువాడ పట్టణంలోని ఆక్స్ఫర్డ్ ప్రైవేటు పాఠశాలలో రుక్మిణి దంత ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు అచుకట్ల జీవన్ పాఠశాలలోని సుమారు 150



మంది విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ చిన్న పిల్లలకు దంత సమస్యలు మొదట్లోనే తెలుసుకోవడంతో దంతాలను శుభ్రం చేసుకోవడం ఎంతో ముఖ్యమని విద్యార్థులకు సూచించారు. ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య సేవలు అందించడం ఎంతో అభినందనీయమని ఆస్పత్రి వైద్యులు అచ్చుకట్ల జీవన్ ను ఆయన అభినందించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లావణ్య,నాయకులు నార్ల ఉదయ్ ,ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేషన్ చైర్మన్ కాసుల



కబురు న్యూస్ న్యూఢిల్లీ, అక్టోబర్ 26

దేశ రాజధాని న్యూఢిల్లీలో తెలంగాణ భవన్లోని అంబేద్కర్ ఆడిటోరియంలో శనివారం మాజీ ఎంపీ సీనియర్ నాయకులు వీహెచ్ హనుమంతరావు రచించిన జీవిత చరిత్ర పుస్తకాన్ని మాజీ స్పీకర్ మీరా కుమారి ఆవిష్కరించారు. పుస్తకావిష్కరణ కార్యక్రమానికి టిపిసిసి



అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీలు తారిక్ అన్వర్, కొప్పుల రాజు, జాతీయ మైనార్టీ అధ్యక్షులు ఇమ్రాన్ ప్రతాప్ గర్, జహిరాబాద్ ఎంపీ సురేష్ షెత్కర్,లతో కలిసి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ పాల్గొన్నారు.

## ఏకో టూరిజం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి.... జిల్లా కలెక్టర్

కబురు న్యూస్ నిజాంసాగర్ అక్టోబర్ 26



నిజాంసాగర్ డ్యాం వద్ద ఎకో టూరిజం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం నిజాంసాగర్ ప్రాజెక్టు వద్ద ఎకో టూరిజం పనులకు సంబంధించిన వాటిపై టూరిజం అసిస్టెంట్ మేనేజర్ రాజు, కన్సల్టెంట్ హరి లతో కలెక్టర్ చర్చించారు. టూరిజం ఏర్పాటుకు ప్రతిపాదించిన పనులకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని,భూమికి సంబంధించిన పనులను వెంటనే ప్రారంభించాలని తహసీల్దార్ భిక్షపతి ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సాంకేతిక లోపంతో నిలిచిన గూడ్స్ రైలు...

- ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులకు ఇబ్బందులు..

కబురు న్యూస్,బోధన్ అక్టోబర్26..

సాంకేతిక లోపంతో గూడ్స్ రైలు నిలిచిపోయిన ఘటన బోధన్ పట్టణంలో శనివారం చోటు చేసుకుంది. దీంతో గంటకు పైగా ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని అసహనం వ్యక్తం చేశారు. బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ రైల్వే స్టేషన్ నుండి బయలుదేరిన గూడ్స్ రైలు అంబేద్కర్ చౌరస్తా వరకు చేరుకోగానే సాంకేతిక సమస్య తలెత్తడంతో అట్టి రైలుకు మరమ్మత్తులు చేయించడం జరిగిందని స్టేషన్ మాస్టర్ రాము వివరించారు. మరమ్మత్తులు పూర్తి అయ్యేసరికి ట్రాఫిక్ జామ్ అయి వాహదారులకు ఇబ్బందులు తలెత్తాయని వివరించారు.

# ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ పై ఛాయా చిత్ర ప్రదర్శన

- జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా వ్యాసరచన,రంగోలి పోటీలు..
- ఫోటో ఎగ్జిబిషన్ లో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..
- సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్..

కబురు న్యూస్,ఆర్మూర్,అక్టోబర్ 26 :

కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా ఈ నెల 28 నుంచి 29వ తేదీ వరకు "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" పై రెండు రోజుల పాటు ఛాయాచిత్ర పదర్శన ఏర్పాట్లు చేసినట్లు సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ తెలిపారు.అందులో భాగంగా సిబిసి ఫీల్డ్ ఆఫీస్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" పై విద్యార్థులకు వ్యాసరచన, రంగోలి పోటీలు నిర్వహించారు.వ్యాసరచన, రంగోలి పోటీలను ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ వేణు ప్రసాద్, సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్



పరిశీలించారు.ఈ సందర్భంగా సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ మాట్లాడుతూ,వ్యాసరచన, రంగోలి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" ఫోటో ఎగ్జిబిషన్ లో అతిథులు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు.ఈ ఫోటో ఎగ్జిబిషన్ను ఈ నెల 28వ తేదీ ఉదయం 10:30 గంటలకు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,ప్రజాప్రతినిధులు,అధికారులు ప్రారంభిస్తారని తెలిపారు.ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ (ఈబీఎస్బీ) కింద జత చేసిన హర్యానా,తెలంగాణ రాష్ట్రాలలోని వివిధ ఆసక్తికరమైన అంశాలు,కళా రూపాలు,వంటకాలు,పండుగలు,స్మారక చిహ్నాలు,పర్యాటక ప్రదేశాలు, క్రీడలు మొదలైన వాటిని తెలియజేసేలా ఈ ఛాయా చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ ఎగ్జిబిషన్ 2024 అక్టోబర్ 28 నుంచి 29వ వరకు ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్





మైదానంలో ఉచితంగా వీక్షించేందుకు తెరిచి ఉంటుందన్నారు. కావున ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ఛాయా చిత్ర ప్రదర్శనలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రణాళికతో చదివి సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలి.. జిల్లా కలెక్టర్





- ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేసిన కలెక్టర్

కబురు న్యూస్ మద్నూర్ అక్టోబర్ 26

విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చదివి సమాజంలో ఉన్నత స్థానానికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం మద్నూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పదవతరగతి విద్యను అభ్యసిస్తున్న తరగతి గదిలోకి వెల్లి విద్యార్థులు చదువుతున్న పుస్తకాలను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి అయిన తర్వాత విద్యార్థుల లక్ష్యం ఏమిటని విద్యార్థులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన యూనిఫాం ప్రతీ ఒక్క విద్యార్థి ధరించాలని సూచించారు. హాస్టల్ లో భోజనం ఎలా వుంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆయా మెడికల్ ఆఫీసర్ ఆనంద్ జాదవ్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని జనరల్ వార్డ్, ఫ్యామిలీ ప్లానింగ్ వార్డ్, స్టార్స్ రూం లను పరిశీలించారు. ఆసుపత్రిలోని వైద్య అధికారులు, సిబ్బంది లకు సంబంధించిన హాజరు రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. నెలవారీ ప్రసవాల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం తహసిల్ కార్యాలయం లోని రికార్డు గదిని సందర్శించారు.అనంతరం సలబాత్పూర్ ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం సేకరణ జరుగుతున్నదని, మహారాష్ట్ర నుండి ధాన్యం రవాణా కాకుండా ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలని తెలిపారు. అదేవిధంగా మహారాష్ట్రా లో శాసనసభ ఎన్నికల దృష్ట్యా పోలీసులు మన జిల్లా, రాష్ట్రం గుండా వెళ్లే ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ ముజీబ్, ఇన్చార్జి ఎంపీడీఓ బి.వెంకట నరసయ్య, ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు


# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ , మానవ హక్కులు ఆర్ టీ ఐ విభాగం

పొన్నం అశోక్ గౌడ్ గాంధీ భవన్, హైదరాబాద్ న్యాయవాది, చైర్మన్ ఆధ్వర్యంలో జీడి రవితేజ మానవ హక్కుల ఆర్.టి.ఐ నియమించారు

కబురు న్యూస్, ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 26

రవితేజ ను తక్షణమే అమలులోకి వచ్చేలా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి న్యాయ, మానవ హక్కులు ఆర్ టీ ఐ శాఖ జాయింట్ కన్వీనర్గా నియమించబడ్డారని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ కోసం రాష్ట్ర ప్రజల కోసం పనిచేస్తారని పార్టీ నాయకత్వాన్ని బలోపేతం చేస్తారని నేను ఆశిస్తున్నాను విశ్వసిస్తున్నాను. సోనియా గాంధీ . రాహుల్ గాంధీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ముఖ్యమంత్రి . ఎ రేవంత్ రెడ్డి రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో (పొన్నం అశోక్ గౌడ్) టీపీసీసీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా రవితేజ





Offi : 040-24603718
Fax : 040-24602383

TELANGANA PRADESH CONGRESS COMMITTEE
LEGAL, HUMAN RIGHTS & RTI DEPARTMENT

Ponnam Ashok Goud
Advocate,
Chairman

Gandhi Bhavan,
Hyderabad

Dear Raviteja

Date:25-10-2024

I am happy to inform that you are hereby appointed as Joint-Convenor, Legal, Human Rights and RTI Department of Telangana Pradesh Congress Committee with immediate effect.

I hope and trust that you work for the Congress party and strengthening the leadership of Smt. Sonia Gandhi Ji, Sri. Rahul Gandhi ji, Hon'ble AICC President, Sri Mallikarjun Kharge ji, and Hon'ble CM Sri. A Revanth Reddy garu, and TPCC President, Sri Mahesh Kumar Goud.

I wish you all success.

(Ponnam Ashok Goud)
Chairman
TPCC Legal Cell

Sri Ravi Teja Jeedi,
Advocate, H NO 2-41/1, VI, Valbapur Village
Veenavanka Mandal of Karimnagar District.

Flat No. 101, Legend Apartments, Somajiguda, Hyderabad - 500 082
Mobile: 9440733088 E mail: ponnamasg@gmail.com

జీడి, న్యాయవాది, కరీంనగర్ జిల్లా వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన రవితేజ ను నియమించారు ఈ యొక్క నియామక పత్రాన్ని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ అట్రాసిట్ రాష్ట్ర ఇన్చార్జ్ తిప్పారపు సంపత్ నియామక పత్రం అందించుకుంటూ అభినందనలు తెలియజేశారు

కబురు
KABURU TELUGU DAILY
ఆదివారం అక్టోబర్ 27 2024

# కల్వకుంట్ల సంజయ్ చిల్లర రాజకీయాలు చేయొద్దు

– కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు.



**కబురు న్యూస్, న్యూస్ కోరుట్ల: అక్టోబర్ 25**
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్తో పాటు మొత్తం కల్వకుంట్ల కుటుంబం చేసేదంతా రాజకీయ వ్యభిచారమేనని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణరావు స్వగృహం జువ్వాడి భవన్లో ఈరోజు జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో డబ్బుకు అమ్ముడుపోయి దొంగ ఓటు వేశాడని అప్పటి ఎమ్మెల్యే మీ తండ్రి కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ను కే చంద్రశేఖర రావు పార్టీ నుంచి బహిష్కరించారు ఇది నిజం కదా ఇది మీరు చేసిన రాజకీయ వ్యభిచారం కాదా గతంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభకు ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ టిడిపి కమ్యూనిస్టుబిఎస్పీ పార్టీలకు చెందిన శాసనసభ్యులను పార్టీ పి రాయింపుల ద్వారా మీ పార్టీలో చేర్చుకుని రాజకీయ వ్యభిచారానికి పాల్పడ్డారా లేదా అని అన్నారు హత్య రాజకీయాలకు పాల్పడింది టిఆర్ఎస్ నాయకులేనని ఇందుకు నిదర్శనంగా గతంలో కోరుట్ల పట్టణంలో కౌన్సిలర్ గా ఉన్న కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ పై హత్యా ప్రయత్నం చేసింది మీప్రభుత్వం హయాంలో కాదాగతం లో మంథని ప్రాంతానికి చెందినఇరువురు భార్యాభర్తలైన హైకోర్టు న్యాయవాదులను పట్టపగలు నడి రోడ్డుపై దారుణంగా హత్య చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో కాదా అని కృష్ణారావు నిలదీశారు హత్యా రాజకీయాలు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి రాజకీయ వ్యభిచారానికి పాల్పడింది కల్వకుంట్ల కుటుంబం అని అన్నారు ఆనాడు జీవన్ రెడ్డి తో పాటు మేమంతా కూడా కాంగ్రెస్ పార్టీ జెండా చేతపట్టి అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం మూసివేసిన చక్కెర ఫ్యాక్టరీ కోసం రైతులకు మద్దతు ధర చెల్లించడం కోసం రుణ మాఫీ కోసం పోరాటం చేషమని అన్నారుకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంతకుముందు శాసనసభ ఎన్నికల మేనిఫెస్టోలో ఏ అంశాలనైతే ప్రకటించారో ఇప్పుడు ఆ హామీలను అమలు చేస్తున్నాం అని అన్నారు కల్వకుంట్ల సంజయ్ ఇప్పటికైనా మీ తండ్రిని కేసీఆర్ ఎందుకు పార్టీ నుంచిబహిష్కరించరోజగిత్యాల జిల్లా ప్రజలకు చెప్పే ధైర్యం ఉందా అని సూటిగా ప్రశ్నించారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుఆడెపు మధు అంతడుపుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## కొత్త కోర్సులను సాధ్యునియోగం చేసుకోండి...

## కళాశాల ప్రిన్సిపాల్ శాంతారామ్..

**కబురు న్యూస్, బోధన్ అక్టోబర్26..**
బోధన్ పట్టణంలోని మైనారిటీ ఐటిఐ కళాశాలలో కొత్త కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ శాంతారాం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదవ తరగతి పాస్ అయి కళాశాలలో ఏడాది మాన్యూఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ కోర్సులో 40సీట్లు, ఇండస్ట్రియల్ రోబోటిక్ అండ్ డిజిటల్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ కోర్సు కు 40 సీట్లు, ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్ కోర్సు కు 20సీట్లు, బేసిక్ డిజైనర్ అండ్ విర్చ్యువల్ వెరిఫైర్ మెకానికల్ కోర్సుకు 24సీట్లు, అడ్వాన్స్ సిఎన్సి మిషిన్ టెక్నీషియన్ కోర్సు కు 24సీట్లు, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సు కు 24సీట్లు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ శాంతారామ్ తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

## అల్ట్రా సౌండ్ స్కానింగ్ యంత్రాన్ని జప్తు చేసిన వైద్యాధికారులు



**కబురు న్యూస్ కామారెడ్డి అక్టోబర్ 26**

కామారెడ్డి పట్టణ కేంద్రంలో రైల్వే గేట్ సమీపంలో కారులో అల్ట్రా సౌండ్ యంత్రాన్ని తరలిస్తున్నారని ముందస్తు సమాచారం మేరకు శుక్రవారం రాత్రి వైద్య అధికారులు ఇట్టెం సిద్ధిరాములు అనే వ్యక్తి నుండి అల్ట్రా సౌండ్ యంత్రాన్ని జప్తు చేసినట్లు జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్ తెలిపారు. పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఇంటిలో మరొక్క యంత్రాన్ని అధికారులు గుర్తించి పిసి పిఎన్డిటి యాక్ట్ ప్రకారం కేసును నమోదు చేయడం జరిగిందన్నారు.

## డ్రగ్స్ వల్ల జీవితాలు రోడ్డున పడతాయి

## ఎండపల్లి ఎంఈఓ రామచంద్రం

**కబురు న్యూస్,: ఎండపల్లి అక్టోబర్ 26**


డ్రగ్స్ అలవాటు పడిన వారు మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యుల జీవితాలు సైతం రోడ్డున పడతాయని ఎండపల్లి మండల విద్యాధికారి రామచంద్రం అన్నారు. విద్యార్థులు జీవితంలో ఎదిగి మంచి కుటుంబంతో సంతోషంగా బతకాలని అన్నారు. క్రీడాకారులను, ఉన్నతాధికారులను ఆదర్శంగా తీసుకుని వారిలాగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని , మత్తు పదార్థాల్లో కాదు అసలైన కిక్కు ఉన్నత శిఖరాలు అధిరోహించడంలో ఉంటుందన్నారు.జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై తయారుచేసిన పోస్టర్ విడుదల చేస్తూ విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలలపై అవగాహన కల్పించారు.డ్రగ్స్ నిర్మూలనకు మండలం లోని ప్రతి పాఠశాలలో ప్రహరీ కబుర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు శనిగరపు రవి మాట్లాడుతూ: ప్రతి ఒక్క విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్ గా పని చేయాలని, స్థానికంగా ఎవరైనా డ్రగ్స్ ఉపయోగిస్తే వెంటనే 1908 కి కాల్ చేసి యాంటీ నార్కోటిక్ బ్యూరో కి సహకరించాలని విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మునీందర్, రాజ్యలక్ష్మి ,నరసింహ చారి, శ్రీనివాస్ రెడ్డి ,శ్రీనివాస్ , వెంకటేశ్వర్లు,శారద, సరస్వతి, ప్రసన్న దీపిక, భూమేష్, ప్రవీణ్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వల్ల జీవితాలు రోడ్డున పడతాయి

## ఎండపల్లి ఎంఈఓ రామచంద్రం




**కబురు న్యూస్, ఎండపల్లి అక్టోబర్ 26**
డ్రగ్స్ అలవాటు పడిన వారు మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యుల జీవితాలు సైతం రోడ్డున పడతాయని ఎండపల్లి మండల విద్యాధికారి రామచంద్రం అన్నారు. విద్యార్థులు జీవితంలో ఎదిగి మంచి కుటుంబంతో సంతోషంగా బతకాలని అన్నారు. క్రీడాకారులను, ఉన్నతాధికారులను ఆదర్శంగా తీసుకుని వారిలాగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని , మత్తు పదార్థాల్లో కాదు అసలైన కిక్కు ఉన్నత శిఖరాలు అధిరోహించడంలో ఉంటుందన్నారు.జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై తయారుచేసిన పోస్టర్ విడుదల చేస్తూ విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలలపై అవగాహన కల్పించారు.డ్రగ్స్ నిర్మూలనకు మండలం లోని ప్రతి పాఠశాలలో ప్రహరీ కబుర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు శనిగరపు రవి మాట్లాడుతూ: ప్రతి ఒక్క విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్ గా పని చేయాలని, స్థానికంగా ఎవరైనా డ్రగ్స్ ఉపయోగిస్తే వెంటనే 1908 కి కాల్ చేసి యాంటీ నార్కోటిక్ బ్యూరో కి సహకరించాలని విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మునీందర్, రాజ్యలక్ష్మి ,నరసింహ చారి, శ్రీనివాస్ రెడ్డి ,శ్రీనివాస్ , వెంకటేశ్వర్లు,శారద, సరస్వతి, ప్రసన్న దీపిక, భూమేష్, ప్రవీణ్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిధులు కేటాయించినందుకు మంత్రి సీతక్కకు

## కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కాటిపల్లి

**కబురు న్యూస్ కామారెడ్డి అక్టోబర్ 26**

కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గారు 15 కోట్ల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి అయిదు కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిగతా 20 కోట్ల పనులకు కూడా త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వ్యాపారస్తులను కలిసిన ఎమ్మెల్యే

– వ్యాపారస్తుల గల్లపెట్టె నిండాలన్నదే నా ఆకాంక్ష
– వ్యాపారస్తుల అభివృద్ధికి తోడ్పాటునందిస్తా–ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**కబురు న్యూస్, రామగుండం అక్టోబర్, 26:**

రామగుండం కార్పొరేషన్ లోని గోదావరిఖని,లక్ష్మీ నగర్ పురవీధుల్లో నెలకొని ఉన్న వ్యాపార సముదాయాల్లోని వ్యాపారస్తులను శనివారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే. వ్యాపార సముదాయాల్లో పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని ఏవైనా సమస్యలు ఉంటే నాకు నేరుగా తెలియజేయలని నా శాయశక్తులా వ్యాపారస్తుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఎవరు అధర్య పడద్దని గౌరవ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ వ్యాపారస్తులతో ముచ్చటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఫ్లోర్ లీడర్లు ఆయా విభాగాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి భారీ తగ్గింపు ధరలతో ఎలక్ట్రానిక్స్ వస్తువులు అమ్మకాలు

**కబురు న్యూస్, నిజాంపేట్ ప్రతినిది**


నిజాంపేట మండల కేంద్రంగా మారుతి కమ్యూనికేషన్ వారు దీపావళి కానుకగా భారీ డిస్కౌంట్ ఆఫర్ తో వస్తువులు ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు ప్రోప్రేటర్ సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రం లో శనివారం రోజున వారు విలేకరులతో మాట్లాడుతూ దీపావళి ధమాకా ఆఫర్ తో పాత వస్తువులు ఇచ్చి కొత్త వస్తువులకు భారీ తగ్గింపుతో కొనుగోలు చేయవచ్చని తెలిపారు. పాత టీవీ ఇచ్చి కొత్త 32 ఇంచుల టీవీ కి కేవలం 9,9 99=00 తీసు కోవాలని తెలిపారు. పాత మిక్స్ పాత కుక్కర్ ఇచ్చి కొత్త వస్తువులకు భారీ తగ్గింపు ధరలతో ఇవ్వబడుతుందని పేర్కొన్నారు.ఈ యొక్క అవకాశాన్ని నిజాంపేట పట్టణ ప్రజలు, అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సతీష్,శ్రీనివాస్, శ్రీకాంత్,సంజయ్, వినోద్, సురేష్, శశివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాలు 2024 పోస్టర్ ఆవిష్కరణ



**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,అక్టోబర్ 26 :**
విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తునటువంటి చెకుముకి సైన్స్ సంబరాల 2024 పోస్టర్ ను శనివారం రోజున జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతులు మీదుగా ఆవిష్కరణ చేశారు.బాల–బాలికల విద్యా, విజ్ఞానం,వికాసం కోరకై నవంబర్ 7న పాఠశాల స్థాయి,నవంబర్ 21న మండల స్థాయి మరియు నవంబర్ 28న జిల్లా స్థాయిల్లో సైన్స్ టెస్ట్ (సంబురాలు) నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ పరిక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు రాష్ట్ర స్థాయి పోటీలు డిసెంబర్ 14,15,16 తేదిల్లో ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పులి జైపాల్,గౌరవ అధ్యక్షులు బాస రాజేశ్వర్,ఉపాధ్యక్షులు శ్రీహరి ఆచార్య, తుక్కడి నారాయణ,కోశాధికారి పండరి,న్యాయవాదులు శంకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన కార్మికులను పరామర్శించిన ఎమ్మెల్యే



**కబురు న్యూస్, రామగుండం అక్టోబర్,26:**
బ్రాహ్మణపల్లి కు చెందిన రోజువారీ కూలిల వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో ట్రాక్టర్లో ఉన్నవారికి తీవ్ర గాయాలు కాగా వాళ్లను హుటాహుటిన చికిత్స నిమిత్తం గోదావరిఖని లోని మమతా హాస్పటల్లో జాయిన్ చేయగా అట్టి విషయం తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మమతా హాస్పిటల్ చేరుకొని గాయపడిన వారిని పరామర్శించి. వీరికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అక్కడ ఉన్నటువంటి వైద్యులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభాగాలు అధ్యక్షులు తదితరులు ఉన్నారు

## బిజెపిలోకి చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

**కబురు న్యూస్, నిజాంపేట్ ప్రతినిది**

నిజాంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు గరుగుల సుధాకర్, కోమ్మట అమర్, కొమ్మట ఎల్లం పంజా కుమార్ శనివారం రోజున చల్మేటి నరేందర్ ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు చేతుల మీదుగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశానికి చేస్తున్న సేవల కు ఆకర్షితులై పార్టీలోకి రావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ఉపాధ్యక్షులు సిద్దరాంరెడ్డి, బూత్ అధ్యక్షులు జాల పోచయ్య, బాబు, అబ్దుల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం కార్యాలయంలో ట్రైని ఐపీఎస్ ఐఆర్ఎస్ ఐపీఎస్ అధికారులు.



**కబురు న్యూస్, దినపత్రిక మెదక్ నర్సాపూర్.**
ఈరోజు అవునా మెదక్ జిల్లానర్సాపూర్ పురపాలక సంఘానికి ట్రైనీ ఐపీఎస్, ఐఆర్ఎస్, ఐఎఫ్ఎస్ మరియు ఐఎఫ్ఓయస్ అధికారుల బృందం విచ్చేసింది. రెండు రోజుల ట్రైనింగ్ లో భాగంగా నర్సాపూర్ పురపాలక సంఘానికి విచ్చేసిన అధికారుల బృందానికి చైర్మన్ అశోక్ గౌడ్ కమిషనర్ శ్రీ రామకృష్ణ రావు గారు పూలమొక్కలు అందించి ఘనంగా ఆహ్వానం పలికారు. మొదటి రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా వారు పురపాలక సంఘంలోని అన్ని శాఖల పనితీరు వివరాలు, విధివిధానాలు అడిగి తెలుసుకున్నారు., మెప్మా విభాగం వారికి సంబంధించిన ఎస్ ఎస్ జి గ్రూప్ రుణాలు, గ్రూప్ లోన్ల వివరాలు తెలుసుకున్నారు. మరియు అంగన్వాడి స్కూళ్లను పర్యవేక్షిస్తూ వారి యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ హాస్టల్లను పరిశీలించి, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు తినే భోజనాన్ని పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి ఉండాలని మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట.. నర్సాపూర్ ఎంపీడీవో మధులత గారు , పిడి ఇందిర . కౌన్సిలర్ పంబాల రామచంద్ర నాయకులు నగేష్ ఆంజనేయులు బాల్ రెడ్డి శానిటైజర్ ఇన్స్పెక్టర్ సల్ల మురళి మేనేజర్ మధుసూదన్ వార్డ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మ సిబ్బంది పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి 10 వేల రూపాయలను అందజేసిన మిత్రబృందం.



**కబురు న్యూస్, ప్రతినిధి, వీణవంక, అక్టోబర్ 27.**
వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలోఇటీవలమృతిచెందిగా,శనివారం దేవరాజ్ మిత్రబృందం, కుటుంబ సభ్యులను పరామర్శించి కర్రె దేవరాజ్ చిత్రపటానికి పూలమాలవేసి,నివాళులుఅర్పిస్తూ,వారికుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియపరుస్తూ,వారి కుటుంబ సభ్యులకు 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో వారి మిత్రులు గాలేటి సురేందర్ రెడ్డి, కొలిపాక శ్రీనివాస్, గోనెల పెద్దులు, రాయణవేణి తిరుపతి, అర్సం శ్రీనివాస్, కర్రె నాని,దూలం నరేష్, పూదరి రమేష్,రాయణవేణి సమ్మయ్య, కొలిపాక రామస్వామి,పోలు రాజు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన రైతు కూలీలకు స్వంత ఖర్చులతో వైద్య సహాయం అందించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్:

**ఎద్దపల్లి జిల్లా ప్రతినిధి: అంతర్గాం:అక్టోబర్ 26:కబురు న్యూస్,**





గాయపడిన రైతు కూలీలకు తన స్వంత ఖర్చులతో వైద్య సహాయం అందించి తన పెద్ద మనస్సు ను మరోమారు చాటుకున్నారు రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్.వివరాల్లోకి వెళ్తే... అంతర్గాం మండలంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడి 6గురు రైతు కూలీలు చిలుక లక్ష్మీ, కొమురక్కా,చిలుక సరిత, పబ్బ ఉమా,చిలుక రాజమణి,చిలుక శంకరమ్మ లకు గాయలైన విషయం తెలుసుకున్న రామగుండం శాసనసభ్యులు సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వెంటనే స్పందించి గాయాలైన రైతు కూలీలని స్థానిక గోదావరిఖని మమతా హాస్పిటల్ లో చేర్పించి తమ సొంత ఖర్చులతో వారికి వైద్యం చేపించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మానాలి ఠాకూర్ హాస్పిటల్ కి వెళ్లి గాయాలు అయిన వారిని పరామర్శించి వారికి అన్ని విధాలుగా ఎమ్మెల్యే తోడుగా ఉంటారని వారికి ధైర్యం చెప్పడం జరిగింది. అనంతరం వైద్య సిబ్బంది తో మాట్లాడి వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని వారికి సరైన వైద్యం అందించాలని కోరడం జరిగింది.

# జర్నలిస్టుల అక్రెడిటేషన్ల జీవో 1395 ను సవరించాలి







**-మీడియా అకాడమీ ఛైర్మన్ ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకోవాలి**
**-అక్రెడిటేషన్ల విధి విధానాల కమిటీలో జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలి**
**-మంత్రి పొంగులేటికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి.**

**కబురు న్యూస్, ప్రతినిధి హైదరాబాద్**
జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డులకు సంబంధించి నియమ నిబంధనల మార్పు కోసం ప్రభుత్వం జారీ చేసిన జీవో 1395 లోపభూయిష్టంగా,ఏకపక్షంగా ఉందని, ఈ జీవోను వెంటనే సవరించి ప్రభుత్వం వేసిన అన్ని జర్నలిస్టు సంఘాలకు, చిన్న పత్రికలకు, మహిళా జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్,ఎల్గొయి ప్రభాకర్, తదితరులు శనివారం రాష్ట్ర సమాచార,పౌరసంబంధాలు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇటు ప్రభుత్వానికి,అటు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ గురుతర బాధ్యతలను నిర్వర్తిస్తున్న జర్నలిస్టులు సమాజం బాగోగులే లక్ష్యంగా పనిచేస్తూ సర్కారుకు సహకరిస్తున్నారని, అలాంటి జర్నలిస్టులకు గుర్తింపు కోసం ప్రభుత్వం సమాచార శాఖ నుంచి అక్రెడిటేషన్ కార్డులను ఇస్తున్నదని అన్నారు. తెలంగాణలో 2015 లో అక్రెడిటేషన్ రూల్స్ తో పాటు జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ జీవో 239 ను అప్పటి ప్రభుత్వం విడుదల చేసిందని, రూల్స్ ఫ్రేమ్ చేయడానికి మాజీ సంపాదకులు రామచంద్ర మూర్తి నేతృత్వంలో అల్లం నారాయణ, కే. శ్రీనివాస్ రెడ్డి, క్రాంతికిరణ్, కే శ్రీనివాస్ ఇతర సీనియర్ ఎడిటర్లతో కలిపి కమిటీ వేసి అక్రెడిటేషన్ ల మార్గదర్శకాలు రూపొందించారని తెలిపారు. వాటిని జీవో 239 ద్వారా ఆమోదించి గత పదేండ్లుగా అమలు చేస్తున్నారని, అయితే తాజాగా అక్రెడిటేషన్ రూల్స్ మార్చేందుకు ప్రభుత్వం జీవో 1395 ను జారీ చేసిందని, అయితే ఈ జీవో అసంబద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ జీవో కు సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ జీవో లో సీనియర్ ఎడిటర్ లు కాకుండా మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక జర్నలిస్టు యూనియన్ చెందిన వారికే ప్రాతినిధ్యం కల్పించారని ఆరోపించారు. గతంలో ఇచ్చిన జీవో 239 ప్రకారం మూడు జర్నలిస్టు సంఘాలకు అవకాశం ఇవ్వాలని, కానీ ఇవ్వలేదని, అలాగే చిన్న పత్రికలను, మహిళా జర్నలిస్టులను పట్టించుకోలేదని వారు మంత్రితో అన్నారు. మీడియా అకాడమీ కనుసన్నల్లో ప్రభుత్వం ఏకపక్షంగా జారీ చేసిన ఈ కొత్త జీవోను ఖచ్చితంగా సవరించిన తరువాతే అక్రెడిటేషన్ కార్డుల నిబంధనలపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. గతంలో నిబంధనలు రూపొందించిన పెద్దమనుషులే మళ్లీ ఇప్పుడు కొత్త నిబంధనల జపం చేస్తున్నారని, మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక యూనియన్ గానీ, మీడియా అకాడమీ గానీ జర్నలిస్టుల అక్రెడిటేషన్ల విషయంలో వాస్తవాలు చెప్పడం లేదని విమర్శించారు. తన ప్రాబల్యాన్ని పెంచుకునేందుకు ఆ యూనియన్ తప్పుడు చర్యలకు పాల్పడుతుందని, దానికి మీడియా అకాడమీ ఛైర్మన్ మద్దతు ఇస్తూ ప్రభుత్వాన్ని జర్నలిస్టుల్లో పలుచన చేసే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఏకపక్ష ధోరణి, తప్పుడు నిర్ణయాల వల్ల ప్రభుత్వం విమర్శలకు గురయ్యే అవకాశం ఉందని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పునరాలోచించి తాజా జీవో 1395 ను సవరించాలని వారు కోరారు. జర్నలిస్టు సంఘాలతో పాటు చిన్నపత్రికలకు, మహిళా జర్నలిస్టులకు కమిటీలో అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ హనుమంతరావుకు ఇచ్చే వినతి పత్రాన్ని జాయింట్ డైరెక్టర్ జగన్ కు సమర్పించారు. మంత్రిని కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు సలీమా,చంద్రశేఖర్,రాజశేఖర్,నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి, హెచ్ యూజే కార్యనిర్వాహక కార్యదర్శి నాగవాణి, పి.విజయ తదితరులు ఉన్నారు.

# యువకుని పై కేసు నమోదు...

**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్26..**
బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో ఓ ఫంక్షన్ హాల్ లో ఓ వ్యక్తి పై దాడి చేసిన యువకునిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 25 శుక్రవారం రాత్రి సుమారు 11 సమయంలో పట్టణంలోని రాకాసి పేట్ లో గల ఓ ఫంక్షన్ హాల్ లో పెళ్లి రిసెప్షన్ జరుగుతుండగా ఎలాంటి ఆహ్వానం లేకుండా సాయి కుమార్ అనే వ్యక్తి ఫంక్షన్ హాల్ లోకి వెళ్లాడని అన్నారు. ఎలాంటి అనుమతి లేకుండా ఫంక్షన్ లో ఫోటోలు, వీడియోలను తన సెల్ ఫోన్ లో తీస్తుండగా, అక్కడే క్యాటరింగ్ చేసే ఖలీల్ అనే వ్యక్తి ఫోటోలు, వీడియోలు తీయవద్దని, అన్నందుకు క్యాటరింగ్ వారితో గొడవ పెట్టుకుని, ఖలీల్ ని తన చేతి కడియంతో మొఖంపై కొట్టి గాయపర్చడం జరిగిందని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పెట్రోలింగ్ పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకోవడంతో,అక్కడ సాయి కుమార్ పోలీసులతో కూడా దురుసుగా ప్రవర్తించి పోలీసు విధులకు ఆటంక పరిచాడని వివరించారు. ఈ సందర్భంగా పెళ్ళి రిసెప్షన్లో జరిగిన సంఘటనపై, పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన సాయి కుమార్ పై శనివారం కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## 'ఆపరేషన్ ఒపేరా'ను గుర్తు చేసిన ఇజ్రాయెల్ వైమానిక దాడి

**కబురు న్యూస్,అక్టోబర్26..**
హెజ్‌బొల్లా చీఫ్ నస్రల్లాను ఇజ్రాయెల్ అంతం చేయడంతో కోపంతో రగిలిపోయిన ఇరాన్ ఇటీవల ఆ దేశంపై క్షిపణి దాడులు చేసింది. దానికి ప్రతీకారంగా తాజాగా ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఇరాన్ సైనిక స్థావరాలు, క్షిపణి తయారీ కేంద్రాలే లక్ష్యంగా విరుచుకుపడింది. అయితే, ఈ దాడులు 1981నాటి 'ఆపరేషన్ ఒపేరా'ను గుర్తు చేస్తున్నాయి.అప్పట్లో అంత సాంకేతికత లేనప్పటికీ ఇరాన్‌లోని లక్ష్యాలను ఇజ్రాయెల్ సైన్యం అత్యంత కచ్చితత్వంతో ఛేదించింది. సుమారు 2000 కి.మీ దూరంలోని న్యూక్లియర్ రియాక్టర్‌ను శత్రుదేశాల కళ్లుగప్పి ధ్వంసం చేసింది. 1981, జూన్ 7 సాయంత్రం 4 గంటలకు 'ఆపరేషన్ ఒపేరా' ప్రారంభమైంది. ఎట్జియాన్ విమానాశ్రయం నుంచి 14 ఫైటర్‌జట్‌లు టేకాఫ్ అయ్యాయి. సాయంత్రం 5.30 ప్రాంతంలో ఇరాక్‌లోని ఒసిరాక్ న్యూక్లియర్ రియాక్టన్‌ను ధ్వంసం చేశాయి. ఎదురుదాడిని తప్పించుకొని చాకచక్యంగా తిరిగి వచ్చేశాయి. అప్పట్లో ఇజ్రాయెల్ ఎఫ్-16ఏ యుద్ధవిమానాలను వినియోగించింది. వీటికి ఎస్కార్ట్‌గా ఎఫ్-15ఏ జెట్‌లు ఉండేవి. వీటిలో కొన్ని మార్పులు చేసి ఎఫ్-15, ఎఫ్-16 జెట్లను ఇజ్రాయెల్ ఇప్పటికీ వినియోగిస్తోంది.తాజా దాడిలోనూ ఇజ్రాయెల్ ఎఫ్-35 జెట్‌లను వినియోగించినట్లు తెలుస్తోంది. శత్రుదేశం రాడార్లకు దొరక్కుండా. ఆ మార్గంలో ఉన్న ఇతర దేశాలను దాటుకొని ఇజ్రాయెల్ ఆపరేషన్ చేపట్టింది. ఈ దాడిలో ఇద్దరు సైనికులు ప్రాణాలు కోల్పోయినట్లు ఇరాన్ వెల్లడించింది. ఇజ్రాయెల్ ఏ క్షణమైనా దాడి చేస్తుందని ఇరాన్‌కు ముందే తెలుసు. సాంకేతికంగా ఇరుదేశాలూ పటిష్ఠ స్థితిలోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో 'ఆపరేషన్ ఒపేరా'ను గుర్తు చేసేలా శత్రుస్థావరాలను ధ్వంసం చేసి.. ఇజ్రాయెల్ దళాలు సురక్షితంగా స్వదేశానికి చేరుకోవడం గమనార్హం.

# తెలంగాణ ప్రదేశ్ కమిటీ లీగల్, హ్యూమన్ రైట్స్ & ఆర్టీఐ డిపార్ట్మెంట్, జాయింట్ - కన్వీనర్ గా జీడి రవితేజ

**కబురు న్యూస్, హుజురాబాద్/ ప్రతినిధి :అక్టోబర్, 26**
హుజురాబాద్ తెలంగాణ ప్రదేశ్ కమిటీ లీగల్, హ్యూమన్ రైట్స్ & ఆర్టీఐ డిపార్ట్మెంట్, చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ అడ్వకేట్, జీడి రవితేజను తేదీ: 25-10-2024 శుక్రవారం రోజు నుండి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ యొక్క న్యాయ, మానవ హక్కులు మరియు ఆర్ టి ఐ, విభాగం జాయింట్-కన్వీనర్గా నియమించారు అశోక్ గౌడ్ రవితేజను ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ కోసం క్రియాశీల పాత్ర పోషిస్తారని నమ్ముతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శ్రీమతి సోనియాగాంధీ నాయకత్వాన్ని బలోపేతం చేస్తారని నేను ఆశిస్తున్నాను అని అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగే రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, తెలంగాణ ముఖ్యమంత్రి, ఎ రేవంత్ రెడ్డి, మరియు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, టిపిసిసి, అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, నాయకత్వని బలపరచాలి, న్యాయ, మానవ హక్కులు మరియు ఆర్ టి ఐ, విభాగాన్ని దుర్వినియోగ పరచకుండా ముందుకు వెళ్లాలని కోరుతూ విజయం వైపు అడుగులు వేయాలి అని అన్నారు, ఈ నియామక పత్రాన్ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వోడితెల ప్రణబ్ బాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తిప్పారపు సంపత్, ఆధ్వర్యంలో జీడి రవితేజను సన్మానించి నియామక పత్రాన్ని అందజేశారు.



# కార్మిక వర్గం చైతన్యంతో పోరాడి సింగరేణి నీ కాపాడుకోవాలి:.

**ఏఐసిసిటియు ట్రేడ్ యూనియన్ ను 11 డివిజన్ లలో బలోపేతం చేయడానికి కార్మికులు కృషి చేయాలి:**

**కార్మికులకు ఇన్కంటాక్స్ రద్దు చేయాలి:**

**ఏఐసిసిటియు జయశంకర్ జిల్లా భూపాలపల్లి కన్వీనర్ చంద్రగిరి శంకర్:**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: భూపాలపల్లి: అక్టోబర్ 26: కబురు న్యూస్,






కార్మిక వర్గం చైతన్యంతో పోరాడి సింగరేణి నీ కాపాడుకోవాలనీ,ఏఐసిసిటియు ట్రేడ్ యూనియన్ ను సింగరేణి 11 డివిజన్లలో బలోపేతం చేయడానికి కార్మికులు అంత కృషి చేయాలనీ ఏఐసిసిటియు జయశంకర్ జిల్లా భూపాలపల్లి కన్వీనర్ చంద్రగిరి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా వారు భూపాలపల్లి కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.....మరింత రెట్టింపు ఉత్సాహంతో ఈ సింగరేణి కార్మిక వర్గం కోసం రాజీలేని పోరాటాలను నడుపుతామని వారు తెలిపారు. సింగరేణి 130 సంవత్సరాల చరిత్రలో అప్పుడు ఉన్న హక్కులను యాజమాన్యం కాలరాస్తుందని, తెలంగాణ ఏర్పాటులో క్రియశిలక పాత్ర పోషి0చిన కార్మికులకు ఒక్క ఇంక్రిమెంట్ ఇచ్చి , దాన్ని సపరేట్ ఇవ్వడం తో కార్మికులు అంత నష్టపోతున్నారని, ఆ ఇంక్రిమెంట్ ను కూడా పెమెంట్ తో కూడిన కంపెనీ బేసిక్ లో కలపాలని వారు డిమాండ్ చేశారు.కారుణ్య నియామకం తో వారసత్వ ఉద్యోగం లో చేరిన పిల్లలకు వారి తల్లితండ్రుల వైద్య ఆరోగ్య0 బాధ్యత కంపినీదే ఐనా కూడా వారసత్వ కార్మికుల దగ్గర యాజమాన్యం 40,000 రూపాయలు ముందే కట్ చేసి తీసుకోవడం ఎంతవరకు సబబు అని వారు విమర్శించారు. ఈ డబ్బులను తిరిగి చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.1997 నుండి పదవి విరమణ పొందిన కార్మికులకు అప్పుడు ఇచ్చిన పెన్షన్ అమలు ను ఈప్పుడు కొనసాగిస్తున్నారని, ఇప్పుడు పెరిగిన నిత్యవసరాల ధరల పట్ల ఈప్పుడు అమలవుతున్న వేజ్ బోర్డు ప్రకారం పెన్షన్ ను కూడా పెంచి ఇవ్వాలని, వారు డిమాండ్ చేశారు. కార్మికులకు ఇన్కంటాక్స్ రద్దు చేయాలి:. కార్మికుల కోసం కార్మికుల కర్షకుల కోసం యాజమాన్యం ఏనాడు పట్టించుకోలేదనీ, ఎమ్మెల్యేలు ఎంపీలు కూడా ఏ రోజు కార్మికుల కోసం సింగరేణి కార్మికుల కోసం పార్లమెంట్లో గాని ఏనాడు చర్చించలేదనీ , సింగరేణి కార్మికులకు ఓట్లు అవసరం ఓట్లు అయిపోయినాక సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ ప్రతి నెల టాక్స్ పడుతుందనీ ,అన్ని సంఘాలు ఎందుకోసం పట్టించుకోవడం లేదనీ,ఎందుకని కార్మికులకు పైసలు వస్తే వాటి మీద పేపర్ స్టేట్మెంట్ కొన్ని సంఘాలు ఇవ్వడం జరుగుతుందనీ ,. ఈ టాక్సీ ఒక్కరోజు సమస్య కాదు కదా అని,అందరి కార్మికులకు సంబంధించిన విషయం కదా అని,కార్మికుల టాక్స్ కోసం అయితే పోరాటాలు చేయాలని ఏఐసిసిటియు భూపాలపల్లి జయశంకర్ జిల్లా కన్వీనర్ చంద్రగిరి శంకర్ అన్నారు.

# ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ రికార్డులు తనిఖీ చేసిన హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్





కబురు న్యూస్, ప్రతినిధి ఇల్లందకుంట అక్టోబర్ 26

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీల్లో భాగంగా హుజరాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ లో రికార్డులను పరిశీలించి కేసు లను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలనీ, 100 డైల్ కు త్వరితగతిన స్పందించాలని, పిర్యాదు దారులతో మర్యాదగా ప్రవార్తించాలని, దొంగతనాలు జరగకుండా చూడాలని సిబ్బందికి తగు సూచనలు ఇవ్వనైనది ఏసీపీ వెంట జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్ ఎస్ఐ రాజకుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్లెక్సీలతోనే ప్రారంభమా ...?, వరి ధాన్యం కొనుగోళ్ళు జరిపేదెన్నడు..???

**– బారెడు ఆశతో ఎదురుచూస్తున్న రైతన్నలు..**

కబురు న్యూస్, ప్రతినిధి, వీణవంక, అక్టోబర్ 26.




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్లో వరిధాన్యం సేకరణ కోసం గ్రామ గ్రామాన ఐకెపి, ఫ్యాక్స్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద గత వారం రోజుల క్రితమే ఎలాంటి ఆర్భాటం లేకుండానే, ఫ్లెక్సీలు కట్టారు తప్ప,కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేయలేదు..??, నేటి వరకు కూడా వడ్ల కొనుగోలు ప్రారంభం కాకపోవడం.. రైతులను తీవ్ర మనోవేదన గురిచేస్తుంది. ఒకవైపు వర్షం భయంతో రైతులు దొడ్డు రకం వరి ధాన్యాన్ని క్వింటాలకు 500 రూపాయల నష్టంతో 1800 రూపాయలకు పచ్చివడ్లను అమ్ముకుంటున్నారు. అదే విషయంపై ఓ రైతును ప్రశ్నించగా.. పంట పెట్టుబడులకు అప్పు తీసుకురావడం జరిగిందని, ఒకవైపు ఐకెపి ప్రారంభమైన కొనుగోలుప్రారంభించలేదని,మరోవైపు అకస్మాత్తుగా వస్తున్న వర్షాలకు భయపడి తక్కువ రేట్లకు అమ్ముకోవడంజరుగుతుందన్నారు.అలాగే సన్న రకాలకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ను ప్రకటించడం సంతోషదాయకమని, కానీ, వానకాలం రైతు భరోసా ఇంతవరకు ఇవ్వలేదని, ఆ నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు.వీణవంక మండల వ్యాప్తంగా వరి ధాన్యాలలో సన్న రకాలను ఎల్బాక,గంగారం గ్రామాలలో ఎక్కువగా సన్న రకాలను ఆరబోసి,రైతన్నలు ఆశగా ఎదురుచూస్తున్న, గ్రామ గ్రామాన ప్రభుత్వ కొనుగోలు సెంటర్లలో నేటి వరకు కూడా కొనుగోలు చేయడం లేదని,ఆరబోసిన వడ్లు వర్షాల వల్ల తడిసి నల్లబడే అవకాశం ఉందని, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు వెంటనే మేల్కొని, గ్రామ గ్రామాన ప్రభుత్వ కొనుగోలు సెంటర్లలో వెంట వెంటనే కొనుగోలు జరిపి రైతులను ఆదుకోవాలని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా జీడి రవితేజ నియామకం



కబురు న్యూస్, ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 26

హుజరాబాద్ కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న జీడి రవితేజ ను టిపిసిసి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా నియమించడం జరిగింది. అనంతరం జీడి రవితేజ మాట్లాడుతూ గతంలో , ఎన్ ఎస్ యూ ఐ యూత్ కాంగ్రెస్ లో గత 12 సంవత్సరాల నుండి పనిచేసిన అనుభవంతో పాటు నన్ను గుర్తించి నా నియమకానికి కృషి చేసిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ , నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆశీస్సులతో నన్ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ గా నియమించిన లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ అశోక్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ నాకు ఇచ్చిన ఈ బాధ్యతను పార్టీ కోసం పరిపూర్ణంగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకుల కోసం కార్యకర్తల కోసం పూర్తి స్థాయిలో లీగల్ సెల్లో అన్ని కేసులు వాదిస్తానని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కేసులు కూడా వాదిస్తానని పూర్తిగా వారికీ అండగా ఉంటారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. నా నియమకానికి పూర్తిస్థాయిలో సహకరించిన ఒడితల ప్రణవ్ బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను

# హత్యకు పాల్పడ్డ వ్యక్తులను జ్యుడీషియల్ రిమాండ్

**– సి.ఐ మహేష్ గౌడ్**

కబురు న్యూస్, దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.



సంగారెడ్డి జిల్లా సదాశివపేట పరిధిలో తేదీ 21.10.2024 నాడు ఉదయం 8:45 గంటలకు ఫిర్యాదు తాంబ్యా ధనలక్ష్మి భర్త ధన్రాజు, వయసు 45 సంవత్సరములు, వృత్తి ప్రైవేటు ఉద్యోగి, నివాసము సిద్దపూర్ కాలనీ పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాది ఇచ్చినారు. ఏమనగా తేదీ.20/21-10.2024 నాటి మధ్య రాత్రి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తన కొడుకు తాంబే అనిల్ రాజ్, వయసు 27 సంవత్సరాలు, వృత్తి స్కావెంజర్ పని గారిని సిద్ధపూర్ కాలనీకి దగ్గర్లో ఉన్నటువంటి ప్రభుత్వ ఫారెస్ట్ నర్సరీ నందు పదునైన ఆయుధాలతో హత్య చేసినట్లుగా ఫిర్యాదు ఇవ్వగా, ఇట్టి విషయంలో సదాశివపేట ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్ నేరం నెంబర్ 531/2024 U/S: 103 BNS నందు కేసు నమోదు చేసి ప్రారంభించగా పరిశోదనలో భాగంగా ఈరోజు 25.10.2024 నాడు నేరస్తులుA-1. మైత్రీ అజయ్ రాజ్ తండ్రి పేరు రాజ్ కుమార్, వయసు 24 సంవత్సరములు, కులం: మేత్రి, వృత్తి: స్కావెంజర్ పని, నివాసం: H.No 502/76/3 సిద్దాపూర్ కాలనీ సదాశివ పేట్ పట్టణం, సంగారెడ్డి జిల్లా, Ph.No.7569359288 తన తల్లిని 2022 సంవత్సరంలో మృతుడు అనిల్ రాజ్ అతని తమ్ముడు శ్రీకాంత్ రాజ్ వల్లనే చనిపోయిందనే ఉద్దేశంతో A-2. తాంబ్యా రాజేష్ తండ్రి రాంప్రసాద్, వయసు 40 సంవత్సరములు, కులము: మేత్రీ, వృత్తి స్కావెంజర్ పని, నివాసము సిద్దాపూరి, సదాశిపేట పట్టణం తన సంసారాన్ని మృతుడు అనిల్ రాజు యొక్క కుటుంబ వలనే విడిపోయిందనే ద్వేషంతో ఇద్దరు కలిసి మృతుడు అనిల్ రాజును చంపాలనే ఉద్దేశంతో తేదీ 20.10.2024 నాడు రాత్రి పేకాట ఆడదామని పథకం వేసి మృతుడు అనిల్ రాజ్ ను సిద్ధపూర్ కాలనీకి ఆనుకొని ఉన్నటువంటి ప్రభుత్వ నర్సరీ భూమిలో ఉన్నటువంటి రేకుల షెడ్డులోకి తీసుకెళ్లి పేకాట ఆడాక చివరగా మృతుడు అనిల్ రాజును, అజయ్ రాజ్ తన వెంట తెచ్చుకున్నటువంటి పదునైన కత్తితో పొడిచి చంపగా, నేరస్థుడు A-2 రాజేష్, అజయ్ రాజుకు సహాయ సహకారాలు అందించినట్లు కేసు నిర్ధారణ అయింది. ఇట్టి కేసును చేదించడంలో ముఖ్య పాత్ర పోషించిన సదాశివ్పేట పోలీస్ స్టేషన్ స్పెషల్ టీం హెడ్ కానిస్టేబుల్ ఎండి. జావిద్, అబ్జల్, కానిస్టేబుళ్లు బి. వెంకటేశం, హొంగార్డు వీరేశం, రమేష్ లు చాలా ప్రాముఖ్యత వహించినట్లు ఈ సందర్భంగా వారిని సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ సంగారెడ్డి అప్రిషియేట్ చేసినట్లు సదాశివపేట ఇన్స్పెక్టర్ మహేష్ గౌడు తెలిపినారు. అరెస్టు చేసిన నేరస్థులను ఈరోజు జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించబోతున్నారు.

# తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుని గా గాజుల భగవాన్

కబురు న్యూస్, హుజురాబాద్/ ప్రతినిధి: అక్టోబర్ 26



హుజురాబాద్ తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గం లోకి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వాస్తవ్యులు పద్మశాలి పెద్దలు సామాజిక సేవా తత్పరుడు గాజుల భగవాన్ నేత ను రాష్ట్ర కమిటీలో ఉపాధ్యక్షులు గా మరియు కరీంనగర్ జిల్లా ఇన్చార్జి గా అదనపు భాధ్యతలు ఇచ్చారు, ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుంది పద్మశాలి జాతి చైతన్యం పొందే విధంగా చేనేత కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని చేస్తారని ఆశిస్తూ మీకు హృదయ పూర్వక అభినందనలు శుభాకాంక్షలు,రాపోలు వీర మోహన్ అధ్యక్షులు తెలంగాణ చేనేత ఐక్య వేదిక హైదరాబాద్ వారు నాపై నమ్మకంతో 2వ సారి అప్పగించిన బాధ్యతలకు న్యాయం చేస్తూ, చేనేత కార్మికులకు అండ దండగా వుంటూ,సంఘం ను బలోపేతం చేసుటకు నా వంతు సహాయ సహకారములు ఎల్లవేళలా అందిస్తానని తెలియ చేస్తూ, రాష్ట్ర అధ్యక్షులు. రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులకు మరియు మన జిల్లా, మండల కుల సంఘ పెద్దలకు పేరు పేరున ధన్యవాదములు తెలియ చేస్తూన్నాను గాజుల భగవాన్ నేత ఉపాధ్యక్షులు/కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్య వేదిక

# అంబేద్కర్ గారినే అవమానిస్తారా

**రాజ్యాంగ నిర్మాతనే బందీ చేస్తారా**

**ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు**

**బొమ్మల మైసయ్య మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు**

కబురు న్యూస్, దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి





హైదరాబాద్ నడి ఒడ్డున ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహం చుట్టూ ఈ అడ్డుగోడల నిర్మాణం క్షమించరాని నేరం పరిగణిస్తున్నాం ప్రజా పాలనలో నిరసనలకే కాదు అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్లి బాధలు చెప్పుకునేందుకు కూడా ప్రజలకు అవకాశం లేకుండా చేస్తారా? విశ్వమానవుడి పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న గౌరవం ఇదేనా రాజ్యాంగంపై ప్రమాణం చేసిన ముఖ్యమంత్రికి సిగ్గనిపించడం లేదా ఇప్పటికే ప్రజా భవన్ ను పోలీసులు, బారిగేట్లతో బందీ చేశారు ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన అంబేద్కర్ విగ్రహం ఉన్న గేటుకు తాళం వేశారు.ఇప్పుడు నగరం నడిబొడ్డున ఉన్న విగ్రహం చుట్టూ ఈ విపరీత చర్యలేంటి? ఈ ప్రపంచ దేశాలలో ఓటు హక్కు కల్పించి కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన ఆ మహానీయునికి ఇదేనా మీరు చేసే విధానం ఇకనైనా కనులు తెరిచి ఆయన ఇచ్చిన ఓటు హక్కుతో గెలిచిన ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ముఖ్యమంత్రులు ఇదేనా మీరు ఆయనకు చేసే గౌరవ మర్యాదలు. ఆయన కోసం చెప్పడమే కానీ ప్రతి రాజకీయ పార్టీలు అధికారములోకి రాగానే మాటలు మార్చి మహనీయుని డాక్టర్ బి.ఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానించడమే కాకుండా ఏదో ఒకచోట మా మహనీయునికి అవమానాలే జరుగుతున్నాయి దళిత ప్రజా సంఘాలు ఏకమై కదలివస్తే ఏ పార్టీ నైనా కూల్ చేస్తాం అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మల మైసయ్య.

# ఛార్టర్డ్ విమానంలో ఆ భారతీయులను వెనక్కిపంపిన అమెరికా.. ఎందుకంటే?

అమెరికాలో అక్రమ వలసదారులను నియంత్రించాలని యూఎస్ డిపార్ట్మెంట్ ఆఫ్ హోంల్యాండ్ (డీహెచ్ఎస్) ప్రయత్నిస్తుంది. ఇందులోభాగంగా తమ దేశంలో అక్రమంగా ఉంటున్న భారతీయులను వెనక్కి పంపించినట్లు డీహెచ్ఎస్ పేర్కొంది. అక్టోబరు 22న ప్రత్యేక విమానంలో వీరిని భారత్‌కు పంపినట్లు తెలిపింది. భారత ప్రభుత్వ సహకారంతోనే ఈ చర్యలు చేపట్టినట్లు అమెరికా వెల్లడించింది. ‘చట్టబద్ధత లేకుండా అమెరికాలో ఉంటున్న భారతీయ పౌరులను వెనక్కి పంపాలని నిర్ణయించుకున్నాం. వలస వచ్చిన ప్రజలు స్మగ్లర్ల చేతిలో బందీలు కాకుండా ఉండేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నాం’ అని డీహెచ్ఎస్ సీనియర్ అధికారి క్రిస్టీ ఎ.కనెగాల్లో పేర్కొన్నారు. గత జూన్ నెలలో ది బోర్డర్ ప్రెసిడెన్షియల్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. అమెరికా నైరుతి సరిహద్దుల్లో అనధికారిక వలసలు 55 శాతం తగ్గినట్లు డీహెచ్ఎస్ గుర్తించింది.

# చిరంజీవి తొలి రంగస్థల నాటకానికి 50 ఏళ్లు..

## నాటి విశేషాలు పంచుకుంటూ మెగాస్టార్ పోస్ట్




**కబురు సినిమా అక్టోబర్ 26..**
"చిరంజీవి రంగస్థలం".. నరసాపూర్ YNM కాలేజీలో వేసిన 'రాజీనామా' నాటకంను గుర్తుచేసుకున్నారు మెగాస్టార్ చిరు. లేటెస్ట్ గా తన ఇంస్టాగ్రామ్?లో కెరీర్?లో వేసిన తొలి నాటకంను గుర్తుచేసుకుంటూ పోస్ట్ చేశారు.

" 'రంగస్థలం' మీద తొలి నాటకం.. YNM కాలేజీలో వేసిన 'రాజీనామా' ! కోన గోవింద రావు గారి రచించిన రాజీనామా' నాటకంతో నటుడిగా తొలి గుర్తింపు. అందుకు బెస్ట్ యాక్టర్?గా గుర్తింపు పొందడం.. జీవితానికి ఎనలేని ప్రోత్సాహం..ఈ (1974 -2024) కాలం.. నా 50 సంవత్సరాల నట ప్రస్థానం..ఎనలేని ఆనందం" అంటూ చిరు తన ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నారు.

'కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు- మహా పురుషు లవుతారు' అన్నాడొక సినీకవి. పట్టుదల, విశ్వాసం, క్రమశిక్షణ, ఓర్పు, కృషి మనిషిని అత్యున్నతంగా నిలబెడతాయి. ఈ మాటల ఆచరణకు ఎవరెస్టు శిఖరం లాంటి నిలువెత్తు సంతకం చిరంజీవి. అటు నట జీవితానికి, ఇటు సమాజ సేవకు తన నిబద్ధతను కనబరుస్తూ సమసమాజ కాంక్షిగా పరిశ్రమిస్తూ నేడు పద్మవిభూషణ్ వరకు ప్రయాణం ఎందరికో ఆదర్శం.


చిన్నతనం నుంచే యాక్టర్ కావాలనే ఆశలను రంగస్థలంపై రంగరించి చూపాడు. మనసులో నాటుకున్న యాక్టింగ్ ఆసక్తి డిగ్రీ పూర్తి కాగానే ఆయన్ని మద్రాస్ ఫిల్మ్ ఇన్ స్టిట్యూట్ లో జాయిన్ అయ్యేలా చేసింది.

పునాదిరాళ్లతో గట్టి నటనా పునాదులు వేసుకొని చిన్నా, పెద్దా అనకుండా ప్రతిపాత్రను ప్రాణంపెట్టి పోషించడమే అతని కౌశలంగా మార్చుకున్నాడు. ఆయన నటిస్తుంటే కైలాసం నుంచి శంకరుడే వచ్చి ఈ కొణిదెల శంకరుడుగా నటిస్తున్నడా! అనిపిస్తుంది. తెరమీద భావాలు పండించడం చూస్తే నవరసాలు ఆయన్ని కైవశం చేసుకున్నాయా అనిపిస్తుంది. శాస్త్రీయ నృత్యం నేర్చుకోకుండానే చేసిన డాన్స్ చూసేవారి మదిని మరిపించక మానవు. శరీరంలో ఎముకలున్నాయా! అన్నట్లుగా ఫ్లెక్సిబుల్ గా ఏ స్టెప్ నైనా అలవోకగా చేసెయ్యగల దిట్ట.

ఇక తాజాగా తొలి నాటకం వేసిన సందర్భంగా తీసుకున్న ఫొటోని చిరంజీవి ఇన్ స్టాలో పోస్ట్ చేయడంతో మెగా అభిమానులకు చాలా స్పెషల్ అనిపిస్తోంది. అప్పటికీ ఇప్పటికీ చిరు ఎంత మారిపోయారో (స్టైల్ లో, ఆ లుక్ లో) అని ఫ్యాన్స్ ఖుషి అవుతున్నారు. ప్రస్తుతం చిరంజీవి 'విశ్వంభర' అనే సోషియో ఫాంటసీ మూవీలో నటిస్తున్నారు.

# కొత్త జానర్.. సరికొత్త ప్రపంచం

**కబురు సినిమా అక్టోబర్ 26..**



'పుష్ప 2'తో డిసెంబరు బరిలో ప్రేక్షకులకు వినోదాలు పంచనున్నారు కథానాయకుడు అల్లు అర్జున్. దీని తర్వాత ఆయన దర్శకుడు త్రివిక్రమ్‌తో ఓ సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. ఇప్పుడీ ప్రాజెక్ట్‌కు సంబంధించి నిర్మాత సూర్యదేవర నాగవంశీ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ చిత్ర స్క్రిప్ట్ పనులు ముగింపుకొచ్చాయని.. జనవరిలో ఓ ప్రత్యేక ప్రోమోతో సినిమాని ప్రకటిస్తామని.. మార్చి నుంచి చిత్రీకరణ ప్రారంభిస్తామని వెల్లడించారు. ఇప్పటి వరకు రాజమౌళి ఎన్నో గొప్ప చిత్రాలు చేశారని.. ఆయన కూడా ముట్టుకోని ఓ కొత్త జానర్‌లో ఈ చిత్రముంటుందని.. దీనికోసం ఇంత వరకు ఎవరూ చూడని ఓ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు నాగవంశీ. 'జులాయి', 'సన్నాఫ్ సత్యమూర్తి', 'అల.. వైకుంఠపురములో' విజయాల తర్వాత అల్లు అర్జున్ - త్రివిక్రమ్‌ల కాంబో నుంచి వస్తున్న నాలుగో సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి.

# కిశోర్ కుమార్ బయోపిక్‌లో ఆమిర్?

**కబురు సినిమా అక్టోబర్ 26..**
'లాల్‌సింగ్ చద్దా' పరాజయం తర్వాత సినిమాల ఎంపికలో ఆచితూచి అడుగులేస్తున్నారు బాలీవుడ్ అగ్రకథానాయకుడు ఆమిర్ ఖాన్. ప్రస్తుతం 'సితారే జమీన్ పర్'తో బిజీగా ఉన్న ఆయన ఇప్పుడు మరో ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపినట్లు తెలుస్తోంది. దివంగత గాయకుడు, నటుడు కిశోర్ కుమార్ బయోపిక్ రానున్నట్లు వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పుడీ చిత్రంలో ఆమిర్ నటిస్తున్నట్లు సమాచారం. "కిశోర్



కుమార్ బయోపిక్‌గా రాబోతున్న ఈ ప్రాజెక్టు దర్శకుడు అనురాగ్ బసు, నిర్మాత భూషణ్ కుమార్‌లకు చాలా ప్రత్యేకం. కొన్ని రోజులుగా వీరిద్దరితో ఈ చిత్రం గురించి ఆమిర్ ఖాన్ చర్చలు జరుపుతున్నారు. ఆమిర్ సైతం ఇందులో నటించడానికి ఉత్సాహంగా ఉన్నారు. త్వరలో పూర్తి వివరాల్ని అధికారికంగా ప్రకటించనున్నారు"ని ఆమిర్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# నవ్వులు పంచే ఓ ప్రేమకథ

**కబురు సినిమా అక్టోబర్ 26..**
కథానాయకుడిగా, ప్రతినాయకుడిగా భిన్నమైన పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తుంటారు విలక్షణ నటుడు ఆర్.మాధవన్. ఇప్పుడాయన ఓ ప్రేమకథా చిత్రంలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో ఫాతిమా సనా షేక్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. "ధర్మాటిక్ ఎంటర్ టైన్‌మెంట్ నిర్మిస్తున్న చిత్రమిది. ఓ యువకుడు, వృద్ధుడి మధ్య జరిగే చమత్కారమైన ప్రేమకథగా



దీన్ని రూపొందిస్తున్నారు. ఇప్పటి వరకూ తెరపైకి రాని ఈ కథలో మాధవన్ సరసన ఫాతిమా నటిస్తోంది. ఇందులో వీరిద్దరి ప్రేమప్రయాణం నవ్వులు పంచేలా ఉంటుంది. ఈ సినిమా చిత్రీకరణను వచ్చే నెల మొదటి వారంలో ప్రారంభించనున్నారు. త్వరలో ఈ ప్రాజెక్టును అధికారికంగా ప్రకటించడానికి సన్నాహాలు చేస్తున్నార"ని మాధవన్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.


# ఆ విషయంలో ఒత్తిడి లేదు..

## కాస్మోటిక్ సర్జరీలపై కృతి కామెంట్స్



**కబురు సినిమా అక్టోబర్ 26..**
హీరోయిన్‌గా అలరిస్తూనే నిర్మాతగానూ విజయం సాధించారు నటి కృతి సనన్ 'దో పత్తి' అనే చిత్రాన్ని నిర్మించి నిర్మాతగా తొలి హిట్‌ను అందుకున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. హీరోయిన్స్ కాస్మోటిక్ సర్జరీలు చేయించుకోవడంపై తన అభిప్రాయాన్ని తెలియజేశారు.'మహిళలు ఎప్పుడూ అందంగా కనిపించాలని వారిపై ఒత్తిడి తీసుకురాకూడదు. అందంగా కనిపించడం కోసం శరీరభాగాలకు సర్జరీలు చేయించుకొనే వారి విషయంలో నేను తీర్పు ఇవ్వలేను. అది పూర్తిగా వారి సొంత నిర్ణయం. శరీరంలో ఒక భాగంలో మార్పు వచ్చినంతమాత్రాన అందంగా కనిపిస్తామన్న నమ్మకం మీకు ఉంటే ఏమైనా చేయించుకోవచ్చు. మీరు తీసుకున్న నిర్ణయం వల్ల వచ్చే సమస్యలను కూడా మీరే ఎదుర్కోవాల్సి ఉంటుంది. మీ జీవితం, మీ ముఖం, నేను అలాంటి విషయాల్లో సలహాలు ఇవ్వను. నేను అందం విషయంలో ఎప్పుడూ ఒత్తిడికి గురికాలేదు. మానసికంగా ఆనందంగా ఉంటే అదే మన ముఖంలో కనిపిస్తుంది. అందుకే ఎప్పుడూ ప్రశాంతంగా ఉండడానికి ప్రయత్నిస్తా. నేను తీసుకునే ఫొటోలకు కూడా ఫిల్టర్లు ఉపయోగించను' అని చెప్పారు.కృతి సనన్ ప్రధాన పాత్రలో నటించి నిర్మించిన 'దో పత్తి' తాజాగా నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలై మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో కృతి ద్విపాత్రాభినయంలో కనిపించారు. శశాంక చతుర్వేది దర్శకత్వం వహించారు. కవలలైన అక్కా చెల్లెళ్ల గురించిన రహస్యాలను వెలికితీసే పోలీసు అధికారి పాత్రలో కాజోల్ నటించారు. 'బ్లూ బటర్ ఫ్లై ఫిల్మ్స్' పతాకంపై కృతి నిర్మించిన తొలి చిత్రమిది. షహీర్‌షేక్, తన్వీ అజ్మీ, బ్రిజేంద్ర కాలా కీలకపాత్రలు పోషించారు.

# నిజాన్ని భయపెట్టొచ్చు.. ఓడించలేము



**కబురు సినిమా అక్టోబర్ 26..**
గోద్రా రైలు దుర్ఘటన అనుకోకుండా జరిగింది కాదని, దాని వెనక ప్రపంచానికి తెలియని ఎన్నో రహస్యాలున్నాయని అంటున్నాడు బాలీవుడ్ కథానాయకుడు విక్రాంత్ మాస్సే. మరి ఆ రహస్యాలేంటో తెలుసుకోవాలంటే 'ది సబర్మతీ రిపోర్ట్' చూడాల్సిందే. ఆయన, రాశీ ఖన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. రంజన్ చందేల్ తెరకెక్కిస్తున్నారు. రిధి డోగ్రా కీలక పాత్ర పోషిస్తుంది. తాజాగా ఈ సినిమా టీజర్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. "దేశ చరిత్రను మార్చిన సంఘటన.. భవిష్యత్తును మార్చిన పరిణామాలు. సత్యాన్ని గగ్గోలు పెట్టిస్తూ భయపెట్టొచ్చు. కానీ.. ఓడించలేము" అని వ్యాఖ్యల్ని జోడించింది. ఇందులో నిజాల్ని బయటపెట్టేందుకు ప్రయత్నిస్తున్న పాత్రికేయులుగా రాశి, విక్రాంత్ కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. 2002 ఫిబ్రవరి 27న జరిగిన ఈ ఘటనలో 59 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దహన కాండ ఆధారంగానే దీన్ని తీర్చిదిద్దుతున్నారు. శోభా కపూర్, ఏక్తా కపూర్ నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే నెల 15న విడుదల కానుంది.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com